తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
బుధవారం
24 సెప్టెంబర్ 2025
పేజీలు : 8





## నివాస గృహాలు లేకుండా హౌజ్ నెంబర్లు ఉంటే
# వాటిని గుర్తించి తొలగించాలి
### అధికారులను ఆదేశించిన మున్సిపల్ కమిషనర్ ప్రఫూల్ దేశాయ్

**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 23 (జనంసాక్షి):** నివాస గృహాలు లేకుండా హౌజ్ నెంబర్లు ఉంటే వాటిని గుర్తించి తొలగించాలని కమీషనర్ ప్రఫూల్ దేశాయ్ అధికారులను ఆదేశించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో మంగళవారం రోజు రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ సెక్షన్ల అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశం లో ఆస్తిపన్నుల వసూళ్లు, అండర్ అసెస్మెంట్, అన్ అసెస్మెంట్లు, రెసిడెన్షియల్ ప్రాపర్టీ కన్వర్ట్ కమర్షియల్, యూజర్ చార్జీల వసూళ్లు, రెసిడెన్షియల్ ప్రాపర్టీ విత్ ట్రేడ్ లైసెన్స్, వితౌట్ స్ట్రక్చర్ హౌజ్ నెంబర్లు, ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు, తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించి సలహాలు సూచనలు చేశారు. వార్డు ఆఫీసర్లు, ఆర్వెల్, ఆర్ ఐలు, టౌన్ ప్లానింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్భంగా కమీషనర్ ప్రఫూల్ దేశాయ్ మాట్లాడుతూ నగరంలో రెసిడెన్షియల్ ప్రాపర్టిల్లో వ్యాపారం చేస్తుంటే అలాంటి ప్రాపర్టీలను గుర్తించి రెసిడెన్షియల్ నుండి కమర్షియల్ కు మార్చేలా అధికారులు చర్యలు తీస్కోవాలన్నారు. ఎలాంటి గృహ సముదాయం లేకున్న హౌజ్ నెంబర్లు ఉంటే త్వరగా గుర్తించి వాటి హౌజ్ నెంబర్లను తొలగించాలన్నారు. అలాంటి వాటి పై ప్రజల నుండి ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా సంబంధిత అధికారుల పై చర్యలు తీస్కుంటామని హెచ్చరించారు. డివిజన్లలో వార్డు ఆఫీసర్లు నిర్వహించే విధుల పై ప్రత్యేక దృష్టి సమర్థవంతంగా మీ విధి నిర్వాహణ చేపట్టాలని అన్నారు. 66 డివిజన్ల లో వార్డు కార్యాలయాలు అన్ని వినియోగంలోకి రావాలని, వార్డు కార్యాలయాల నుండే ఆఫీసర్లు విధినిర్వహణ చేయాలన్నారు. డివిజన్ వారిగా ప్రభుత్వ స్థలాలు ఎక్కడున్నాయో గుర్తించి వాటి వివరాలను రిజిస్టర్ లో పొందు పరచాలని అన్నారు. ప్రభుత్వ స్థలాల్లో ఇల్లీగల్ కన్ స్ట్రక్షన్ చేసి హౌజ్ నెంబర్లు ఉంటే అలాంటి హౌజ్ నెంబర్లను తొలగించాలన్నారు. వాటికి సంబంధించిన వివరాలను అందించాలని ఆదేశించారు. విద్యుత్ శాఖ కమర్షియల్ మీటర్ల వివరాల ప్రకారం అలాంటి ప్రాపర్టిలను సర్వేచేసి రెసిడెన్షియల్ నుండి కమర్షియల్ కు మార్చి ఆన్ లైన్‌లో అబ్ డేట్ చేయాలని ఆదేశించారు. అండర్ అసెస్మెంట్, అన్ అసెస్మెంట్ ను వేగ వంతం గా పూర్తి చేసి ప్రాపర్టీ వివరాలను ఆన్ చేయాలని అన్నారు. ప్రాపర్టీ టాక్స్ తో పాటు యూజర్ చార్జీలను కూడ వసూలు చేయాలని, స్వచ్ఛ ఆటోలు చెత్త కలెక్షన్ కొసం సరిగా రావడం లేదని ప్రజల నుండి ఫిర్యాదు వస్తున్నాయని, వార్డు ఆఫీసర్లు స్వచ్ఛ్ ఆటోల పై పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఆర్థిక సంవత్సరం ఆస్తిపన్నుల టార్గెట్‌ను వేగవంతం గా పూర్తి చేసేలా చర్యలు తీస్కోవాలన్నారు. మొండి బకాయి ధారుల పై కఠినంగా వ్యవహారించాలని అన్నారు. బాకాయిలు చెల్లించని వారికి నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేసి పన్నులు చెల్లించని వారి నల్లా కనెక్షన్లను తొలగించాలని ఆదేశించారు. ప్రభుత్వ ప్రాపర్టీ ల పన్నులు కూడ వసూలు చేయాలన్నారు. డెమాలుషన్ చేసిన ప్రభుత్వ భవనాల హౌజ్ నెంబర్లు ఏమున్నా వాటిని తొలగించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమీషనర్ ఖాధర్ మొహియుద్దీన్, అసిస్టెంట్ కమీషనర్ సందీప్ కుమార్, డీసిపి బషిరొద్దిన్, ఏసిపి వేణు, ఆర్వోలు, ఆర్ఐ లు వార్డు ఆఫీసర్లు, సెక్షన్ క్లర్కులు పాల్గొన్నారు.



## సీఎం రేవంత్‌ను కలిసిన
# ప్రభుత్వ విప్‘ఆది’

**వేములవాడ, సెప్టెంబర్ 23 (జనంసాక్షి):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన ఆలయ అభివృద్ధి పై, జిల్లాకు సంంధించిన పలు అంశాలపై ముఖ్యమంత్రితో ప్రభుత్వ విప్ చర్చించడం జరిగింది. ఆలయ అభివృద్ధికై ఇటీవల శృంగేరి పీఠం పర్యటన విషయాలను, ప్రస్తుతం ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి, విస్తరణ పనులు ప్రారంభం అయ్యాయని పనులు ముమ్మరంగా సాగుతున్నాయి అని ముఖ్యమంత్రి కి తెలిపారు.

## కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలపై దాడి
### నిందితుడిని అరెస్ట్ చేసిన సీఐ బిల్లా కోటేశ్వర్



**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 23 (జనంసాక్షి):** కొత్తపల్లి మండలం శాంతినగర్‌లో సెప్టెంబర్ 21న రాత్రి బతుకమ్మ ఆడుకుంటున్న మహిళలపై జరిగిన దాడి ఘటనలో పోలీసులు నిందితుడైన షేక్ సజ్జును అరెస్ట్ చేశారు.

మిగతా 6లో

## పాడుబడ్డ రైస్ మిల్ గోడ కూలి..
# రెండు ప్రాణాలు బలి



నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 23 (జనం సాక్షి) :
నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలో సోమవారం రాత్రి పెను విషాదం చోటు చేసుకుంది. పాడుబడ్డ రైస్ మిల్ గోడ కూలి నిద్రిస్తున్న సమయంలో ఒకే కుటుంబానికి చెందిన తండ్రి కూతుళ్లు అక్కడికక్కడే మృతి చెందడం దారుణం. దీనికి సంబందించిన పూర్తి వివరాలు స్థానికులు, పోలీసులు తెలిపిన ప్రకారం ఇలా ఉన్నాయి. కోటగిరి మండల కేంద్రానికి చెందిన ఇందూరు మహేష్ (22) అయన కూతురు గౌతమి (ఒక నెల) అయన భార్య మహేశ్వరి ముగ్గురు కూడా వారి ఇంట్లో నిద్రిస్తుండగా వారి ఇంటి పక్కన ఉన్న సాయిబాబా రైస్ మిల్ కు చెందిన గోడ కూలి మృతుడి ఇంటి మీద పడిందని, గోడ యొక్క మట్టి పెల్లలు మహేష్ యొక్క తల మరియు చాతి మీద పడడం వలన మహేష్ చనిపోయినాడు, మహేష్ కూతురు గౌతమి మీద మట్టి పెల్లలు పడడంతో గౌతమి కూడా చనిపోయిందని తెలిపారు. అదేవిదంగా మహేష్ భార్య మహేశ్వరి తల మరియు కాళ్లకు కూడా గాయాలు అయ్యాయని, శిథిలావస్థలో ఉన్న రైస్ మిల్ కూలి పోయే ప్రమాదం ఉందని తెలిసి కూడా మరమ్మత్తులు చేయించని కతేవర్ విట్టల్ రావు, లక్ష్మీకాంత్, కృష్ణ, నాగేశ్వరరావు, రామ్ కుమార్ లపై చట్టరీత్యా చర్య తీసుకోవాలని మృతుడి తండ్రి ఇందూర్ సాయిలు ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కోటగిరి ఎస్ ఐ సునీల్ తెలియజేశారు.

# సిరిసిల్లలో సుపారీ హత్య

- సిరిగిరి రమేష్ హత్యకు భూమి తగాదాలే కారణం..
- సిరిసిల్ల హత్య చేసి వేములవాడలో వదిలేసిన తీరు
- హంతకులు రియల్ బాధితులు



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23 (జనంసాక్షి):**
రియల్ ఎస్టేట్ వ్యాపారంలో కొనసాగి వివాదాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిన సిరిగిరి రమేష్ అదే రియల్ వ్యాపారంలో సుపారి హత్యకు గురైనట్లు వేములవాడ అడిషనల్ ఎస్పీ శేషాద్రిన్ రెడ్డి తెలిపారు. ఈనెల 19 న సిరిగిరి రమేష్ హత్య చేయబడి మృతదేహం కారులో వేములవాడ నంది కమాన్ వద్ద పోలీసులు గుర్తించిన విషయం తెలిసిందే. హంతకుల కోసం దర్యాప్తు చేసిన పోలీసులు హత్య చేసిన చిర్రం రవి, అలా వంశీ లను పట్టుకొని రిమాండ్ కు తరలించారు. పోలీసుల వివరాలు ప్రకారం ఎస్సీ కార్పొరేషన్ కింద సిరిగిరి రమేష్ కు చందుర్తి మండలంలో పెట్రోల్ బంకు వచ్చింది. దీనిని అదే ప్రాంతానికి చెందిన చిర్రం రవికి ఇవ్వడానికి భూమి బదులుగా ఇవ్వాలని ఒప్పందం చేసుకొని సిరిగిరి రమేష్ భూమి రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. కానీ ముందుగా అనుకున్న విధంగా పెట్రోల్ బంకును అప్పగించకపోవడంతో పాటు భూమిని తిరిగి రిజిస్ట్రేషన్ చేయకుండా సదరు భూమిని వేరే వారికి అమ్మకం చేసేందుకు ప్రయత్నాలు కొనసాగించాడు. ఇక తన భూమి తనకు రావాలంటే సిరిగిరి రమేష్ ను అంతమొందించాలని నిర్ణయించుకున్న రవి, వంశీ తో కలిసి పథకం పన్నాడు. దీనిలో భాగంగానే ఎద్దండి వెంకటేష్, అలా వంశీ లకు సూపరి ఇచ్చి పథకం ఈనెల 19న సిరిసిల్లలో పెద్దూరు సబ్ స్టేషన్ సమీపంలో కారు ఆపి, కారులో నిద్రిస్తున్న సిరిగిరి రమేష్ ను, అలా వంశీ కదలకుండా గట్టిగా కాళ్లు పట్టుకొని ఉండగా, చిర్రం రవి కారు వెనక సీట్లో కూర్చొని సిరిగిరి రమేష్ ను కదలకుండా గట్టిగా పట్టుకోగా, డ్రైవర్ సీట్ లో కూర్చున్న ఏద్దండి వెంకటేశు వారితో తెచ్చుకున్న కత్తితో

మిగతా 6లో

## కార్పోరేట్ జీఎంని సన్మానించిన డివిజన్ అధికారులు



**యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 23 (జనం సాక్షి) :** సింగరేణి ఆర్జీ-2 ఏరియాకు మొట్టమొ దటిసారిగా వచ్చిన జీఎం (ఇఅండ్ఎం) ఫిట్జ్ రాల్డ్ జేసురత్నం ఏరియా లోని వివిధ విభాగాలను సందర్శించారు. మంగళవారం జీఎం చాంబర్లో ఈ నెల పదవి విరమణ పొందుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని ఆర్జీ-2 ఏరియా అధికారుల బృందం ఆత్మీయంగా శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జీ జీఎం మాలోత్ రాముడు మాట్లాడుతూ ఫిట్జ్ రాల్డ్ జేసురత్నం అంచెలంచెలుగా ఎదిగి జనరల్ మేనేజర్ స్థాయికి ఎదిగారని, సంస్థ పని పట్ల వారికున్న అంకితభావం వారిని ఈ స్థాయికి చేర్చిందన్నారు. ఆయన అందరికి ఆదర్శప్రాయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సంతోష్ కుమార్, ఏరియా ఇంజనీర్ సుజన్ మెహ్రా, అధికార ప్రతినిధి అరవింద్ రావు, డీజీఎం (ఐఈడి) మురళికృష్ణ, డిజియం (సివిల్) ధనంజయ, డీజీఎం (ఈఅండ్ఎం) వెంకటరాంరెడ్డి, డీజీఎం రాంచంద్ర, క్వాలిటీ డిజియం సుభాష్, హుస్సేన్, బంధోపాధ్యాయ, ఎస్టేట్ అధికారిణి సునీత, ఐటి మేనేజర్ అశ్విని, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహ్మద్ పాల్గొన్నారు.

## 5 లక్షల ఎల్వోసి మంజూరు చేపించిన రాష్ట్ర ప్రభుత్వ విప్


CHIEF MINISTER'S OFFICE

**ముస్తాబాద్ సెప్టెంబర్ 23 (జనం సాక్షి):** ముస్తాబాద్ మండలం అవునూరు గ్రామానికి చెందిన కాసారాపు రాజేష్ కు అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ఫోన్ ద్వారా ప్రభుత్వ విప్ కు ఆది శ్రీనివాస్ తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ ప్రభుత్వం నుండి 5 లక్షల రూపాయలను ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేపించారు. కాగ ఎల్ఓసి మంజూరు చేపించడం పట్ల బాధిత కుటుంబ సభ్యుల హర్షం వ్యక్తం చేశారు

## హనుమాన్ దేవస్థానానికి 20 లక్షల మంజూరు



**హుజురాబాద్, సెప్టెంబర్ 23 (జనం సాక్షి) :**ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని దేవాలయాలకు కాంగ్రెస్ ప్రభుత్వం, హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో అభివృద్ధి ప్రథంలో ముందుకు వెళ్తున్నాయని హనుమాన్ దేవస్థాన చైర్మెన్ కొలిపాక శంకర్ అన్నారు .మంగళవారం నాడు నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేవస్థాన అభివృద్ధికి,కమిటీ హాల్ కు 20 లక్షల ఎస్డిఫ్ నిధులు మంజూరు చేశారని నిధులు మంజూరు చేపించడానికి కృషి చేసిన ప్రణవ్ కు,జిల్లా మంత్రులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. హుజూరాబాద్ నడిబొడ్డున ఉన్న హనుమాన్ దేవస్థానాన్నీ ఏళ్లుగా పాలించిన పాలకులు పట్టించుకునే నాధుడు కరువయ్యాడని ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం రోజున ఇచ్చిన మాట ప్రకారం ప్రణవ్ నిధులు కేటాయించారని,హిందుత్వం అని చెప్పే ఈ ప్రాంత ఎంపీ ఆలయాలకు ఏం నిధులు కేటాయించారో తెలపాలని కోరారు.ప్రజా ప్రభుత్వంలో గుళ్లు,బడులు అభివృద్ధి జరుగుతున్నాయని ఇది శుభపరిణామమని అన్నారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రణవ్ బాబు చిత్రపటానికి పాలాభిషకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో,కమిటీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ పట్టణ,మండల అధ్యక్షులు,మహిళా అధ్యక్షురాలు,సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ తనిఖీ చేసిన డిఎల్ పిఓ



**ముస్తాబాద్ సెప్టెంబర్ 23 ( జనం సాక్షి):** ముస్తాబాద్ మండల కేంద్రంలోని మేజర్ గ్రామప ంచాయతీ కార్యాలయాన్ని అకస్మా త్తుగా తనిఖీ చేసిన రాజన్న సిరిసిల్ల జిల్లా డిఎల్పిఓ వీరభద్రయ్య . రికార్డులను పరి శీలించారు. బతుకమ్మ, దసరా పండగ పనులను దగ్గరు ండి చూసుకోవాలని పంచా యితీ ఈవో రమేష్ కిసూచించారు. ఎంపీఓ వైద్, బిక్షపతి పంచాయతీ సిబ్బంది ఉన్నారు

## తూతూ మంత్రంగా గండి పనులు

**ముస్తాబాద్ సిస్టంబర్ 23( జనం సాక్షి):**ముస్తాబాద్ మండల కేంద్రంలోని కెనాల్ కాల్వ కు గండిపడి రోడ్డుమీదికి నీళ్లు వస్తున్నాయి. గతంలో కూడా ఇదే మాదిరిగా గండిపడ్డాది తూతూ మంత్రంగా పనులు చేస్తూ వదిలేస్తున్నారు. అని రైతులు ఆరోపణ చేస్తున్నారు. నీటిపారుదల శాఖఅధికారులు పర్మనెంట్ గాఉండే విధంగా పనులుచేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## సింగరేణి కార్మికులను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్

### టీబీజీకెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రాంమూర్తి



**యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 23 (జనంసాక్షి) :** సింగరేణి కార్మికుల కష్టార్జితం నుండి వాస్తవ లాభాలపై కార్మికుల వాటా చెల్లించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని టీబీజీకెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రాంమూర్తి అన్నారు. 2024-25 సంవత్సరానికి సంబంధించిన వాస్తవ లాభాలు 6394 కోట్లకు 2360 కోట్లు మాత్రమే ప్రకటించి 4034 కోట్లు పక్కకు పెట్టడం అంటే సింగరేణి కార్మిక వర్గానికి ఆర్థిక దోపిడికి గురి చేయడమేనన్నారు. ఐదు లక్షలు లాభాల వాటా రావలసిన కార్మికునికి లక్ష 95వేలకే పరిమితం చేయడం సింగరేణి కార్మిక వర్గం శ్రమను దోచుకోవడమేనని గత సంవత్సరం సింగరేణి అభివృద్ధికి పక్కన పెట్టిన డబ్బులు ఏమయ్యాయో తెలియదు కానీ ఈ సంవత్సరం 34శాతం లాభాలలో చెల్లిస్తామన్నామని చెప్పి 6394 కోట్లలో 2360 కోట్లకే లాభాల వాటా చెల్లింపును పరిమితం చేయడమంటే వాస్తవ లాభాలలో 12.8శాతం మాత్రమే లాభాల వాటా కార్మిక వర్గానికి చెందిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మాత్రమే మొదలైందని దీనిపై పోరాడాల్సిన గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు స్పందించకుండా ఆ కార్యక్రమంలో పాల్గొనడం శోచనీయమన్నారు. గత సంవత్సరం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం మాత్రమే లాభాల వాటా కోతపై నిరసన ప్రకటించడం జరిగిందని ఇకనైనా సింగరేణి కార్మిక సంఘాలు కార్మిక వర్గానికి జరుగుతున్న నష్టం పై కలిసికట్టుగా స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కేంద్ర ఉపాధ్యక్షులు చెరుకు ప్రభాకర్ రెడ్డి, ఐ. సత్యం, బేతి చంద్రయ్య, చల్లా రవీందర్ రెడ్డి మామిడి తిరుపతి, దాసం సురేందర్, ముసుకుల అనిల్ రెడ్డి, రవితేజ, కూర తిరుపతి, హరి ప్రసాద్, బొడ్డు రమేష్, నరేష్, వెంకటేష్, దాసరి శ్రీనివాస్, శశాంక్, నరేష్, జాడి వెంకటి, శ్రీనివాస్ రెడ్డి, సుందర్ ,సంపత్ రెడ్డి ,శ్రీనివాస్, రాములు, గెల్లు సదయ్య , లింగారెడ్డి, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ సంస్కరణలు.. పేద, మధ్య తరగతి ప్రజలకు వరం

### దేశ ప్రధాని నరేంద్ర మోదీ కి అభినందనలు

### బీజేపీ సీనియర్ నాయకులు కాశెట్టి



**హుజురాబాద్, సెప్టెంబర్ 23 (జనం సాక్షి) :**జీఎస్టీ సంస్కరణలు పేద, మధ్య తరగతి ప్రజలకు ఒక వరమని బీజేపీ సీనియర్ నాయకులు, కౌ ఫౌండేషన్ చైర్మన్ కాశెట్టి కుమార్ అన్నారు. దేవీ శరన్నవరాత్రులు ప్రారంభమైన వేళ ప్రధాని నరేంద్ర మోదీ జీఎస్టీ సంస్కరణలు తీసుకు రావడం ఆనంద దాయకమన్నారు. శరన్నవరాత్రుల సమయంలో జీఎస్టీ తగ్గించి, ప్రజలకు మంచి చేసిన ప్రధాని మోదీ నిండు నూరేళ్లు అయోరారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. జీఎస్టీ సంస్కరణలతో ప్రజలపై ఖర్చుల భారం తగ్గుతుందని, ప్రతి ఇంటికి, రైతులు, విద్యార్థులకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. జీఎస్టీ శ్లాబ్ల మార్పులతో ట్రాక్టర్ల నుంచి పాఠ్యపుస్తకాలు, మందుల వరకు అన్నింట్లో ఆదా అవుతుందని, ధరలు తగ్గడం వల్ల ప్రజలు కొనుగోళ్లపై శక్తి పెరుగుతుందన్నారు. దీనివల్ల వేలమంది వ్యాపారులు, ఎకౌంటెంట్లు, అధికారులు, ఉద్యోగుల నిపుణులకు ప్రయోజనం కలిగే అవకాశాలు ఉంటాయని కాశెట్టి కుమార్ అన్నారు. ఆత్మనిర్భర్, వికసిత్ భారత్ స్ఫూర్తితో పనిచేయాలన్న ప్రధాని స్వదేశీ నినాదానికి ప్రజలందరూ సంపూర్ణ మద్దతు ప్రకటించాలని కోరారు. జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు ఊరట కల్పించిన ప్రధాని మోదీకి కాశెట్టి కుమార్ అభినందనలు తెలిపారు.

## స్నేహితుల కుటుంబాలకు మేమున్నామని ఆపన్న హస్తం



**ఉమ్మడి మేడిపల్లి,సెప్టెంబర్23 (జనంసాక్షి):** జగిత్యాల జిల్లాలోని భీమారం మండలంలో మన్నెగూడెం గ్రామంలోని అక్షర అభ్యాసం నేర్చుకునే నాటినుండి ఉన్నత విద్య వరకు అభ్యసించే వరకు,కలిసి ఆడుకున్నారు,కలిసి చదువుకున్నారు,ఒకరికొకరు తోడుగా ఉన్నారు,కానీ ఆ స్నేహితుల్లో ముగ్గురు పలు కారణాలతో మరణించారు,ఆ కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాయని, తమతో ఆడిపాడిన మిత్రుల కుటుంబాలు కష్టాల్లో ఉన్నాయని తెలిసిన ఆ మిత్రులు ఆ మూడు కుటుంబాలను అక్కున చేర్చుకున్నారు.మన్నెగూడేం గ్రామంలో 1995-96 సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదివిన విద్యార్థులు ముగ్గురు పలు కారణాలవల్ల మరణించారు వారి కుటుంబం ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉందని తెలిసినా పూర్వ విద్యార్థులు తమ స్నేహితుల కోసం దాతృత్వాన్ని చాటుకున్నారు, అందరూ ఒకచోట చేరి మృతి చెందిన మూడు కుటుంబాలకు అండగా నిలవాలని నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా తలా ఇంత డబ్బులు పోగు చేసి మూడు కుటుంబాల సభ్యులకు ఒక్కొక్కరి కుటుంబానికి లక్ష రూపాయల చొప్పున అందజేశారు .తమ స్నేహితులు ఉన్నప్పుడు ఎంతో ఆనందంగా గడిపే వారమని, ఒకరిని విడిచి ఒకరు ఉండే వాళ్ళం కాదని, కానీ ఇప్పుడు తమ మిత్రులు తమ కళ్ళేదుట లేకపోవడం బాధాకరమని ,అందుకే ఆ కుటుంబాలకి అండగా ఉండేందుకు చిన్నపాటి సాయం చేస్తున్నామని తెలిపారు.అంతేకాకుండా ఇకాపై ఆ కుటుంబాలకి ఏ అవసరం ఉన్న తామందరం కలిసి వారి వెంట ఉంటామని,వారి బాగోగులను చూసుకుంటామని తెలిపారు.స్నేహితులు ఈ రోజు మృతి చెందిన స్నేహితుల ఇళ్లకు వెళ్లి వాళ్లను ఓదార్చి,వారికి సాయం అందించారు.స్నేహమంటే జల్సాలు చేయటం కోసమో,లేకా అవసరానికి వాడుకోవటమో కాదు అని, మిత్రుల కుటుంబాలు కష్టాల్లో ఉన్నప్పుడు,వాళ్లు లోకంలో లేకపోయినా మేమున్నామని ధైర్యాన్ని అందిస్తున్న ఇలాంటి స్నేహితులు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

# ‘ఖని’లో చందర్ జన్మదిన వేడుకలు



**గోదావరిఖని, జనంసాక్షి :**రామగుండం నియోజకవర్గ జన హృదయ నేత, ఆపద్బాంధవుడు, మనసున్న మారాజు మాజీ శాసనసభ్యులు, పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు.రామగుండం నియోజకవర్గంలోని పాలకుర్తి, అంతర్గాం, రామగుండం కార్పోరేషన్ పరిధిలో ఘనంగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, కోరుకంటి అభిమానులు జన్మదిన వేడుకలు చేపట్టారు.ఆయా డివిజన్లలో..గ్రామాల్లో సేవ కార్యక్రమాలు..అన్నదాన కార్యక్రమాలు, అర్థిక సహాయలందించారు.కోరుకంటి చందర్ క్షేమంగా నిండు నూరేళ్ళు ఆయూర్ ఆరోగ్యాలతో వర్థిలాలని దేవాలయాల్లో పూజ కార్యక్రమాలు చేపట్టారు.రామగుండం పట్టణంలో బిఆర్ఎస్ నాయకులు బోడ్డుపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో తబిత అశ్రమంలో అన్నదానం చేశారు. ఎన్టీపీసీ సాయిసేవ మందిర్‌లో మాజీ కార్పోరేటర్ కుమ్మరి శ్రీనివాస్ కుమ్మరి-శారద దంపతులు అన్నదానం చేశారు.స్దానిక గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో మాజీ కార్పోరేటర్ పాముకుంట్ల భాస్కర్, నాయకులు నీరటి శ్రీనివాస్, ధర్మశాస్త్ర నిత్యాన్నదాన వేదిక వ్యవస్దాపకులు కౌటం బాబు ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.బిఆర్ ఎస్ పార్టీ మహిళ నాయకురాలు ముద్దసాని సంధ్యారెడ్డి అధ్వర్యంలో జ్యోతి గాంధీ పౌండేషన్, అక్షయ పాత్ర ఫౌండేషన్ సంయుక్త నిర్వహణలో దివ్యాంగులైన మహిళలకు విజయమ్మ ఫౌండేషన్ అధ్యక్షుడు కోరుకంటి మణిదీప్ చేతులమీదుగా చీరలను అందించారు .బిఆర్ఎస్ మాజీ ఫ్లోర్ లీడర్ నారాయణదాస్ మారుతి అధ్వర్యంలో జ్యోతిగాంధీ పౌండేషన్ నిర్వహణలో పేదింటి పిల్లలకు పాకెట్ మనీ అందించారు. టిఆర్ఎస్వీ రామగుండం నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కొలుగూరి సాయికుమార్ చింటూ అధ్వర్యంలో జ్యోతి గాంధీ ఫౌండేషన్ నిర్వహణలో పేదింటి వారికి పాకెట్ మనీ అందించారు.

**ఆశ్రమాల్లో అన్న దానాలు**
**పేదలకు సేవ కార్యక్రమాలు**
**అర్థిక సహాయాలు**

రామగుండం నగరపాలక మాజీ మహిళ కార్పోరేటర్లు గాదం విజయ, కల్వచర్ల కృష్ణవేణి, జనగామ కవిత సరోజిని, బాదే అంజలీదేవి మహత్కార్యం చేపట్టారు.జ్యోతి గాంధీ ఫౌండేషన్ నిర్వహణలో డయాలిసిస్ పేషంట్లకు పాకెట్ మనీ అందించారు. అమ్మపరివార్ ఆశ్రమంలో కోలుగూరి సా యి కుమార్ (చింటూ) అన్న దానం చేశారు .అంత ర్గాం మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మాజీ సర్పంచ్ బండారి ప్రవీన్ రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈశ్వర కృప ఆశ్రమంలో అన్నదానం, 8వ కాలనిలో సేవ కార్యక్రమాలు చేశారు.నాయకులు ఆర్శనపల్లి శ్రీనివాస్, సట్టు శ్రీనివాస్, కొలిపాక మధుకర్ రెడ్డి, ఇరుగురాళ్ల శ్రావన్, కొడి రామకృష్ణ, ఆవునూరి వెంకటేష్, శిరంశెట్టి శ్రీనివాస్,అర్షణపెల్లి శ్రీనివాస్, నిమ్మరాజుల సాగర్, కర్రీవేద శ్రీనివాస్ రెడ్డి, శివరాత్రి గంగాధర్, గుమ్మల నవీన్, సారయ్యనాయక్, మహిళ నాయకురాలు కోడిపుంజుల కోమల, తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ ఆందోళనలతోనే లాభాల్లో వాటా ప్రకటన




**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి వ్యాప్తంగా గుర్తింపు సంఘం (ఏఐటియుసి) చేసిన ఆందోళనల వల్లనే రాష్ట్ర ప్రభుత్వం లాభాల్లో వాటా ప్రకటన చేశారని,ఈ ప్రకటన విషయంలో యాజమాన్యం గుర్తింపు సంఘంతో చర్చించకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకోని కార్మికులను, గుర్తింపు సంఘాన్ని అవమానించిందని, దీనిని ఏఐటియుసి తీవ్రంగా వ్యతిరేకిస్తుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పేర్కొన్నారు.మంగళవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.సింగరేణి యాజమాన్యం 2024-2025 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన లాభాలను ఆర్థిక సంవత్సరం ముగిసి ఆరు నెలలు గడిచినా లాభాలు ఎన్ని వచ్చాయో చెప్పకుండా నిర్లక్ష్యం చేయడం వల్లనే ఏఐటియుసి సెప్టెంబర్ 19న లాభాలు ప్రకటించి 35శాతం వాటా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అన్ని జనరల్ మేనేజర్ కార్యాలయాల వద్ద ధర్నా నిర్వహించడం ద్వారా యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది 34 శాతం వాటా ప్రకటన చేశారని ఆయన పేర్కొన్నారు.సెప్టెంబర్ 20న ముఖ్యమంత్రిని కలిసి లాభాల్లో వాటా ప్రకటన, కార్మికుల ముఖ్యమైన పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం ఇవ్వడంతో సెప్టెంబర్ 22న యాజమాన్యం లాభాల్లో వాటా ప్రకటన కార్యక్రమంలో పాల్గొనాలని గుర్తింపు సంఘంకు తెలుపగా యూనియన్ నాయకత్వం హాజరు కావడం జరిగిందని, కాని యాజమాన్యం సంస్థకు వచ్చిన లాభాలను గుర్తింపు సంఘంతో చర్చించకుండా ఏకపక్షంగా ప్రభుత్వంతో ప్రకటన చేయించడాన్ని సోమవారం సింగరేణి భవన్‌లో జరిగిన సమావేశంలో తీవ్రంగా వ్యతిరేకించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. యాజమాన్యం తీరు కార్మికులను,గుర్తింపు సంఘంను అవమానించడమేనని ఆయన ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రకటనలో వాటా విషయంలో యాజమాన్యం సరైన విధానం అవలంబించలేదని ఆయన పేర్కొన్నారు.సింగరేణి లో లాభాల్లో వాటా ప్రకటన విషయంలో ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న గత ముఖ్యమంత్రులు గుర్తింపు సంఘం యాజమాన్యంతో చర్చలు జరిపి ప్రకటించే ఆనవాయితీ ఉందని, కానీ 2014 నుంచి కేసిఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మంత్రులను, ఎమ్మెల్యేల సమక్షంలో వాటా ప్రకటన విధానాన్ని మార్చారని ఆయన ఆరోపించారు.అదే విధానాన్ని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తుందని ఆయన ఆరోపించారు.గత కేసిఆర్ ప్రభుత్వానికి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి తేడా ఏం లేదని, ఈ ప్రభుత్వం కూడా కేసిఆర్ విధానాలను సింగరేణి లో అమలు చేస్తుందని ఆయన ఆరోపించారు. సోమవారం జరిగిన లాభాల్లో వాటా ప్రకటన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కి ఆరువేల కోట్ల పైగా లాభాలు వచ్చాయని, నాలుగు వేల కోట్ల రూపాయలు సంస్థ భవిష్యత్తు అవసరాల కోసం అని పక్కకు పెట్టి కేవలం 2360 కోట్ల రూపాయల నుంచి 34 శాతం వాటా ఇస్తున్నామని 809 కోట్ల రూపాయలు దసరా పండుగలోపు చెల్లిస్తామన్నారని ఆయన అన్నారు.కాంట్రాక్టు కార్మికుల వల్లే లాభాలు వస్తున్నాయని చెబుతున్న యాజమాన్యం పది వేల రూపాయలు బోనస్ అడిగితే ఇవ్వకుండా 500 పెంచడం ఏమిటి అని, బిక్షమా అని ఆయన ప్రశ్నించారు.లాభాల్లో వాటా ప్రకటన అనంతరం యూనియన్ నాయకత్వం అంతా సింగరేణి భవన్‌కు వెళ్లి యాజమాన్యం అనుసరించిన వైఖరిని తీవ్రంగా వ్యతిరేకించామని ఆయన పేర్కొన్నారు.కార్మికుల పెండింగ్ సమస్యల స్వంత ఇంటి పథకం, మారుపేర్ల సమస్య, కొత్త గనులు, అలవెన్సులపై ఆదాయపు పన్ను చెల్లింపు, తదితర సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని కలవడం జరిగిందని, ముఖ్యమంత్రి స్పందించి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కు యాజమాన్యం తో మాట్లాడి పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారని ఆయన అన్నారు. దీని పై యాజమాన్యం తో మాట్లాడగా త్వరలోనే సమస్యల పై చర్చించేందుకు నిర్ణయం తీసుకుంటామని యాజమాన్యం తెలిపిందని ఆయన అన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే ఏఐటియుసి ఆందోళన కార్యక్రమాల కు పిలుపు నిస్తుదని ఆయన అన్నారు.

ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శులు మద్దిఎల్లాగౌడ్, వై.వి.రావు, కేంద్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కందుకూరి రాజారత్నం,ఆర్జీ.టూ బ్రాంచి కార్యదర్శి జీగురు రవిందర్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గౌతం గోవర్ధన్,నాయకులు దాసరి శ్రీనివాస్,పెద్దెల్లి శంకర్, సంతోష్, అటికేటి రాజు, సమ్మిరెడ్డి, శంకర్‌రావు, ఆకుల సురేష్, కీర్తి శేఖర్, రాజేందర్, తిరుపతి, వెంకటేష్, రాజయ్య, శ్రీకాంత్, పడాల కనకరాజు, గంగారపు చెంద్రయ్య, ఆర్.రాజేశ్వరరావు,జె.దేవయ్య, తాని రాజబాబు, కలవల జగన్నాథం, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే చందర్

గోదావరిఖని, జనంసాక్షి :మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కోరుకంటి చందర్ తమ జన్మదినం సందర్భంగా మంగళవారం హైదరాబాదులో కేటీఆర్‌ను కలిసారు.కేటీఆర్ శాలువాతో సన్మానించి ఆశీస్సులు అందించారు.

# రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ కబడ్డి పోటీలకు

## చౌటుపల్లి విద్యార్థి ఎంపిక



**కమ్మర్పల్లి23సెప్టెంబర్(జనం సాక్షి)**మండలంలోని చౌటుపల్లి ఉన్నత పాఠశాలలో చదువుతున్న జాన్ పాల్ నాయక్ సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. ఆంధ్రయ్య,పాఠశాల పిడి. కల్లెడ నాగేష్ తెలిపారు.35వ సబ్ జూనియర్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు ఈనెల 25 నుండి 28 వరకు ముప్కాల్ మండలంలో జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరచాలని విద్యార్థికి మండల విద్యాధికారి సూచించారు.ఈ సందర్భంగా కబడ్డీ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి లింగయ్య,గంగాధర్ విద్యార్థిని అభినందించారు.

# ఊపందుకున్న ఆలయ అభివృద్ధి పనులు

## ఈవో కార్యాలయం కూల్చివేత



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23 (జనంసాక్షి )**వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ పనులు ఊపందుకుంటున్నాయి.దీనిలో భాగంగా ఆలయ ఈవో కార్యాలయాన్ని మంగళవారం కూల్చివేసారు.రూ 150 కోట్ల నిధులతో రాజన్న ఆలయం, పట్టణ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.ఈవో కార్యాలయంతో పాటు, ప్రసాదాల తయారీ విభాగం, ఓపెన్ స్లాబ్,గోదాం,నివేదన శాలతో పాటు ప్రసాదాల విక్రయ కేంద్రాలను సైతం కూల్చివేస్తారు. 1991 సంవత్సరంలో ఈవో కార్యాలయాన్ని నిర్మించారు.1994 సంవత్సంంలో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్టీఆర్, లక్ష్మీ పార్వతి రాజన్న ఆలయానికి వచ్చిన సందర్భంలో ఈవో కార్యాలయంలో గెస్ట్ హౌస్ ను ఏర్పాటుచేశారు.అప్పటినుండి ఆ గెస్ట్ హౌస్ ను ఎన్టీఆర్ గెస్ట్ హౌస్ అని పిలుస్తున్నారు. ప్రస్తుత కూల్చివేత పనుల్లో ఎన్టీఆర్ గెస్ట్ హౌస్ నేల మట్టమైనది.

# ఐలమ్మ జయంతిని విజయవంతం చేయాలి

## రజక సంఘం నాయకులు



**హుజురాబాద్: సెప్టెంబర్ 23 (జనం సాక్షి):**ఈనెల 26న రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే వీరనారి, పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ జయంతిని విజ యవంతం చేయాలని రజక సంఘం నాయకులు కోరారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ...హుజురాబాద్ పట్టణంలోని హుజురాబాద్ ఏరియా ఆసు పత్రి ముందుగల ఐలమ్మ చౌరస్తా వద్ద జయంతి వేడుకలను ఈనెల 26న నిర్వహిస్తు న్నామన్నారు. ఈ జయంతిని విద్యావేత్తలు, ప్రజాసంఘాలు, ఉద్యోగ సంఘాలు, మేధావులు, యువకులు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొలీపాక సారయ్య, రజక యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నిమ్మటూరి సాయికృష్ణ, రజక సంఘం రాష్ట్ర నాయకులు కొల్లిపాక శంకర్, హుజురాబాద్ రజక సంఘం మండలాధ్యక్షుడు సుంకరి రాజమౌళి, కొలిపాక శ్రీనివాస్, గోపు సారయ్య తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ అల్ఫోర్స్ పాఠశాలకు శ్రీముఖం జారీ

**ఆర్మూర్, సెప్టెంబర్ 23 ( జనంసాక్షి):**ఆర్మూర్ పట్టణంలోని మామిడిపల్లి శివారులో గల అల్ఫోర్స్ పాఠశాలకు ఎంఈఓ రాజగంగారాం శ్రీముఖం జారీ చేశారు.పరీక్షల పేరుతో సెలవు రోజుల్లో పాఠశాల నడుపుతున్న ట్టు పిర్యాదు రావడంతో వివరణ కోరుతూ శ్రీముఖం జారీ చేశారు.సెలవు దినాలలో పిల్లల్ని పాఠశాలకు రప్పించకూడదని.ఎవరైనా ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

## ఎమ్మెల్సీ తానిపర్తి భాను ప్రసాదరావును మంత్రితో కలిసి పరామర్శించిన వీరగోని రమేష్ గౌడ్



సుల్తానాబాద్,సెప్టెంబర్ 23(జనంసాక్షి) : ఎమ్మెల్సీ తానిపర్తి భాను ప్రసాదరావు మాతృమూర్తి ప్రేమలత ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో, మంగళవారం ఎమ్మెల్సీ భాను ప్రసాదరావు నివాసంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమలుశాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుతో కలిసి మండలంలోని గర్రెపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నేత మాజీ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు వీరగోని రమేష్ గౌడ్ పరామర్శించి, ప్రేమలత చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారి వెంట పలువురు గర్రెపల్లికి చెందిన నాయకులు ఉన్నారు.

## నేడు ఎమ్మెల్యే చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ : అదనపు తహసిల్దార్ అన్నపురెడ్డి రాకేష్



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 23(జనం సాక్షి) :** నేడు మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు, స్థానిక యశోద నరహరి ఫంక్షన్ హాల్లో ఉదయం 10 గంటలకు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజ య రమణారావు చేతుల మీదుగా చెక్కుల పంపిణీ కార్యక్ర మం జరుగుతోందని అదనపు తహసిల్దార్ అన్నపురెడ్డి రాకేష్ తెలిపారు. మండలం తో పాటు మున్సిపల్ కు చెందిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగస్వామ్యం ఐ,విజయవంతం చేయాలని అదనపు తహసిల్దార్ అన్నపురెడ్డి రాకేష్ కోరారు.

## ఘనంగాదుర్గా మాతా నవరాత్రుల ఉత్సవాలు ప్రారంభం



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 23(జనం సాక్షి) :** దుర్గామాత నవరాత్రి ఉత్స వాలను సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పూసాల భక్త మార్కండేయ దేవాలయంలో నవరాత్రి ఉత్సవాలను ఘనంగా ప్రారంభించినట్లు చైర్మన్ వలస నిలయ్య తెలిపారు. తథనంతరము నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమము ప్రారంభించగా, అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో,దాదాపు 500 మంది భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ వలస నీలయ్య,వల్స భాస్కర్, పేగడ కిషన్, ఓడ్నా ల రమేష్, గుండేటి రమేష్, బుర్ర సునీల్ భవాని, చీకట్ల నవీన్ భవాని, పూసాల గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ వలస నీలయ్య మాట్లాడుతూ దుర్గామాత దయవల్ల ప్రజలందరూసుభిక్షంగాఉండాలని సుఖసంతోషాలతో వర్ధిల్లాలని దుర్గామాతను వేడుకొన్నారు.

## చార్టెడ్ అకౌంటెంట్లో ప్రతిభ కనపరచిన కేరళ మోడల్ పాఠశాల విద్యార్థిని సాహితి



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 23(జనంసాక్షి) :** సుల్తానాబాద్ పట్టణం కేరళ మోడల్ పాఠశాల విద్యార్థిని కొమురవెల్లి సాహితి చార్టెడ్ అకౌంటెంట్ లో తన అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఎంపికయ్యారు. 2025 విద్యా సంవత్సరానికి గాను కొమురవెల్లి సాహితి సీఏ లో ఎంపిక కావడం పట్ల కేరళ మోడల్ పాఠశాల కరస్పాండెంట్ సిజ్జు ఎస్ నాయర్ తోపాటు తండ్రి శ్రీధర్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఎంబిబిఎస్ ఎంపిక. అదే కేరళ మోడల్ పాఠశాల విద్యార్థి ఎనగంటి వర్షిత్ ఎంబీబీఎస్ కు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పాఠశాల కరస్పాండెంట్ సిజ్జు ఎస్నాయర్ ఎనగంటి వర్షిత్ ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థిని సన్మానించిన బంజారా సేవా సంఘం



**ఎడపల్లి, సెప్టెంబర్ 23 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన నెనావత్ దివ్య నీట్ లో మంచి ర్యాంక్ తో ఎంబిబిఎస్ సీటు సాధించినందున మంగళవారం ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం తరపున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆకలితో ఉన్నవారికి ఆహారం పెట్టడం గొప్ప ఆనందాన్నిస్తుంది

### క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్



**మంథని, (జనంసాక్షి) :** లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి ఆధ్వర్యంలో జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ ఆవరణలో నిర్వహిస్తున్న "మీల్స్ ఆన్ వీల్స్" ద్వారా 729రోజులుగా నిత్య అల్పాహార పంపిణిలో భాగంగా ఈరోజు లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ అడ్మినిస్ట్రేటర్ ,ప్రకృతి వైద్య నిపుణురాలు డాక్టర్ శరణ్య యాదవ్ పుట్టినరోజు సందర్భంగా డా.శరణ్య మారుతి యాదవ్, మాజీ జడ్పీటీసీ క్లబ్ డైరెక్టర్ గంటవెంకటరమణ రెడ్డి చేతుల మీదుగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత అల్పాహార వితరణ చేయడం జరిగింది. అనంతరం లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ ఎల్లపుడు పేదల కోసం పనిచేస్తుంది అని తెలిపారు.పుట్టిన రోజు వేడుకలకు హంగు హర్భటాలతో ఎదుటివారికి కళ్లలో ఆనందం కలిగించడం కన్నా, అందులో నుండి చిన్నపాటి ఖర్చుతో ఆకలితో ఉన్నవారికి ఆహారం పెట్టి వారి కళ్లలో ఆనందం చూడాలనుకోవడం చాలా గొప్ప విషయం. ఉదయాన్నే రోగులు, బంధువులు ఆకలితో ఎదురుచూస్తున్న వారికి అల్పాహారం అందించడం ద్వారా మనసుకు సంతృప్తినిచ్చిందనీ తెలిపారు.ఇట్టి కార్యక్రమాన్ని మేము చెప్పగానే విజయవంతం చేసిన లైన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపెల్లి సభ్యులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు.మీరు కూడా మీ పుట్టిన రోజు , పెళ్ళి రోజు, ప్రత్యేకమైన రోజులలో మీ వంతుగా ఒక రోజు పేదవారికి ఆకలి చేయడానికి ముందుకు రావాలని కోరారు మరిన్ని వివరాలకు లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ 9014255745 కు సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మీల్స్ ఆన్ వీల్స్ కన్వినర్ లయన్ బెల్లంకొండ జయపాల్ రెడ్డి, జోన్ చైర్మన్ లయన్ సాదుల వెంకటేశ్వర్లు, లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి అధ్యక్షులు లయన్ బొడకుంట రాంకిషన్, సెక్రటరీ లయన్ మీసాల సత్యనారాయణ ట్రెజరర్ లయన్ కళాశికం మహేందర్ రావు, ఇమిడియట్ పాస్ట్ ప్రెసిడెంట్ లయన్ వేల్పుల రమేష్ ,ఉపాధ్యక్షులు లయన్ జక్కుల సాయిలు, సీనియర్ సభ్యులు లయన్ ఆరెపల్లి కుమారస్వామి, లయన్ దుబాసి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్పై చర్యలు తీసుకోవాలి

### కలెక్టరేటును ముట్టడించిన బీసీ సంఘాల నాయకులు




**రుద్రంగి సెప్టెంబర్ 23 (జనం సాక్షి)**ప్రజాపాలన దినోత్సవంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ను అవమానించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రుద్రంగి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూం జలపతి,బీసీ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ కార్యాల యంలనికి బీసీ సంఘాల నాయకులు నేతృత్వంలో పెద్ద సంఖ్యలో బీసీ సంఘాల ప్రతినిధులు కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు తూం జలపతి మాట్లాడుతూ... ఈ నెల 17న సిరిసిల్లలోని కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజాపాలన దినోత్సవం కార్యక్రమానికి సకాలంలో హాజరు కాకపోవడమే కాకుండా, జాతీయ గీతాలాపన జరుగుతున్న సమయంలో పెద్దగా సైరన్ వేసుకుని వచ్చి కలెక్టర్ ప్రొటోకాల్ ఉల్లంఘించారని, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బీసీ బిడ్డ అయినందునే ఆయనకు ప్రొటోకాల్ ప్రకారం స్వాగతం పలకలేదని మండిపడ్డారు. కలెక్టర్ ఉద్దేశపూర్వకంగా బీసీ బిడ్డను అవమానించిన కలెక్టర్ సందీప్కుమార్ ఝా పై చర్యలు తీసుకోవాలని కోరారు.

## అంగన్వాడి కేంద్రాలలో పౌష్టికాహారం పై అవగాహన కార్యక్రమం



**రుద్రంగి సెప్టెంబర్ 23 (జనం సాక్షి)** పోషణ మాసంలో భాగంగా ఈరోజు రుద్రంగి మండలం కేంద్రంలోని మానాల 1 అంగన్వాడీ కేంద్రంలో మరియు దసరా నాయక్ తండ,వీరుని తండ అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహారం పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత మాట్లాడుతూ... పౌష్టికాహారం తీసుకోవడం వల్ల బరువు తక్కువ పిల్లలు పుట్టడం నివారించవచ్చు. పౌష్టికాహారం పిల్లలకు ఇవ్వడం ద్వారా పిల్లల్లో లోప పోషణ కుంటూ పడకుండా చూడొచ్చు తల్లులకు ఈ వివిధ వంటకాలపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అంజలీదేవి, శారద, రజిత,వసంత లు మరియు తల్లులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్

**మెట్ పల్లి, సెప్టెంబర్ 23,(జనం సాక్షి)**మెట్ పల్లి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మెట్ పల్లి పట్టణ మరియు మెట్ పల్లి మండలంలోని గ్రామాలకి చెందిన 1,398,600/- పదమూడు లక్షల తొంభై ఎనిమిది వేళ ఆరువందల రూపాయల విలువగల 52 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందించడం జరిగింది.





## కల్వచర్లలో స్వశక్తి మహిళలకు హెల్త్ క్యాంప్

**మంథని, (జనంసాక్షి) :**బీపెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్ల గ్రామ పంచాయతీ ఆవరణలో స్వచత హే సేవా ' కార్యక్రమంలో భాగంగా గ్రామం లోని గ్రామాఖ్య సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్. దేవేందర్ చే మంగళవారం స్వశక్తి మహిళలకు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మహిళలకు మందులు పంపిణీ చేసి తగు సూచనలు ఇచ్చారు. డాక్టర్. దేవేందర్ మాట్లాడుతూ.. మహిళ లలో రక్త హీనత ఎక్కువ ఉంటుందని దానికి సరియైన పోష్టిక ఆహారం తీసుకోవాలన్నారు. మాజీ జడ్పిటిసి గంటా వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ.. అందరు పరిసరాలను పరిశుభ్రగా ఉంచుకోవాలని తద్వారా అనేక వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమం లో డాక్టర్. దేవేందర్, మాజీ జడ్పీటీసీ గంటా వెంకటరమణ రెడ్డి, ఐకెపి సిసి బండి. శ్రీధర్, ఏఎన్ఎం తార. వివోఏ లు, ఆశ వర్కులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## మీడియాషన్ యాక్ట్ తో సత్వర న్యాయం

మెట్ పల్లి, సెప్టెంబర్ 23,(జనం సాక్షికొత్తగా వచ్చిన మీడియాషన్ చట్టంతో కక్షిదారులకు సత్వర న్యాయం జరుగుతుందని కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు మెట్ పల్లి బార్ అసోసియేషన్ కు చెందిన న్యాయవాదులు ఒజ్జెల శ్రీనివాస్, బక్కూరి రమేష్, తునికి వేణు గోపాల్, పసునూరి శ్రీనివాస్ లు ఇటీవల మీడియాషన్ శిక్షణ పూర్తి చేసుకున్న సందర్భంగా వారిని శాలువాతో సన్మానం చేయడం జరిగిం దని, ఏర్పాటు పెండింగ్ కేసుల వల్ల కక్షిదారుల్లో ఉన్న నిరాశ, నిస్పృహ తొలగించడానికి మధ్యవర్తిత్వ కేంద్రాల్ని ఏర్పాటు చేయడం శుభపరిణామం అన్నారు. మీడియాషన్ ఆక్ట్ వల్ల కేసుల పరిష్కారం లో పెరుగుతుందన్నారు.ఈ కార్యక్రమం లో ఆకుల ప్రవీణ్ ఉన్నారు.

# జిఎస్‌టి స్లాబ్‌ల తగ్గింపు మోడీ చారిత్రక నిర్ణయ



**బోయినపల్లి, సెప్టెంబర్ 23 (జనం సాక్షి)** పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక చేయూతగా ప్రధాని నరేంద్ర మోడీ, జి ఎస్ టి స్లాబ్‌లను తగ్గిస్తూ చారిత్రక నిర్ణయం తీసుకున్నారని కొత్త జి ఎస్ టి స్లాబ్‌లు మంగళవారం రోజు నుండి అమలులోకి వచ్చిన సందర్భంగా బోయినపల్లి మండల బీజేపీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు ఎడపల్లి పరుశురామ్ నాయకత్వంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వస్తు, సేవల పన్ను జి ఎస్ టి నిర్మాణాన్ని సులభతరం చేస్తూ 5%,18% స్లాబ్‌లు మాత్రమే కొనసాగనున్నాయని, విలాసవంతమైన వస్తువులకు అధిక పన్ను విధానం అమలులో ఉంటుందని తెలిపారు. ఈ సవరణల వలన ప్రభుత్వానికి ఆదాయ నష్టం తలెత్తినా, వినియోగం పెరగడం, పన్ను చెల్లింపులో క్రమశిక్షణ మెరగడం వలన రాష్ట్రాలకు లాభం కలుగుతుందని చెప్పారు. చిన్న వ్యాపారాలకు పన్ను విధానం సులభతరం కావడంతో వ్యాపారవేత్తలకు ఊతం లభిస్తుందని, ఉద్యోగావకాశాలు పెరుగుతాయని ఆయన వివరించారు. తాత్కాలిక ఆదాయ నష్టాల కంటే ప్రజల సంక్షేమానికే ప్రాధాన్యం ఇస్తూ ప్రధాని మరోసారి ధైర్యవంతమైన నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహ చారి, మాజీ మండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు బొంగోని అశోక్ గౌడ్, స్వామి కుమార్, సుంకపాక ప్రభు, మెరుపుల గంగాధర్, మిరియాల శరత్, సారంపల్లి రాజు, కందారపు వెంకటేష్, కళ్యాణ అనిల్, రాచర్ల రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అనాథ పిల్లల పుట్టిన రోజు వేడుకలు

**జమ్మికుంట, సెప్టెంబర్ 23 (జనం సాక్షి)**:జమ్మికుంటలో బాలవికాస స్వచంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన అనాథ పిల్లల పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ పేదవారికి అండగా ఉండాలని బాలవికాస కృషి చేస్తుందని, నిన్ననే ఎంగిలిపూల బతుకమ్మ పండుగ ప్రారంభం అయిందని, అందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు




తెలుపుతున్నానన్నారు. ఇప్పుడే అమ్మవారిని దర్శించుకుని వచ్చిన మనం ఎక్కువ పూజించుకొనేది అమ్మవార్లనే మన దేశ సంప్రదాయంలోనే మహిళలను పూజించుకునే గొప్పతనం ఉంది అన్ని పండుగల్లో కొలిచేది మహిళలనే ఇప్పుడు మహిళల పండుగ జరుగుతోందన్నారు. స్త్రీలు పట్టించుకున్న ఇల్లు మాత్రమే గొప్పగా ఉంటుందని,భర్త చనిపోతే పిల్లలను సర్వస్వంగా భావించి ఆడవారు పెళ్లి చేసుకోకుండా ఉంటారు తప్ప మగవారు ఉండలేరన్నారు. స్త్రీకి తొక్కుడు బండకు ఉన్నంత ఓపిక ఉంటుంది అంటారన్నారు. ఆడపిల్ల అమ్మగారి ఇంటికి వస్తే ఎలా ఉంటుందో నేను హుజూరాబాద్ కి వస్తే అలా ఉంటుందన్నారు. ధర్మం, న్యాయం శాశ్వతం మంచి, చెడు తర్కించే సత్తా ప్రజలకు ఉంది అని నమ్మే వాడిని నేనన్నారు. నిరంతరం ప్రజల మధ్యే ఉంటున్న ఎక్కడ ఉన్నా నా యావ ద్యాస ఏంటో మీ అందరికీ తెలుసు అన్నారు. బాలవికాస ఎలా పేదలకోసం పని చేస్తుందో,నేను కూడా ఉన్నంత కాలం పేదల కోసం పనిచేస్తా అని హామీ ఇస్తున్నానన్నారు.

# ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా వేదిక ఏర్పాటుకు స్థల పరిశీలన



**నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్ 23 జనం సాక్షి**...ఈనెల ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా కామారెడ్డి జిల్లాలో పర్యాటక ప్రాంతాలు,వాటి విశిష్టత మరియు భవిష్యత్తులో కామారెడ్డి జిల్లాను పర్యాటక రంగంలో తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేయబోయే కార్యక్రమాన్ని మండలంలోని మహిమాన్విత పుణ్యక్షేత్రం కాకతీయుల కళావైభవం కలిగిన తాండూర్ త్రిలింగ రామేశ్వర దేవాలయం వద్ద ఏర్పాటు చేయుటకు జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి విజయలక్ష్మి మరియు డిపిఎంలు సాయిలు,రాజయ్య స్థానిక ఏపిఎం రామ్ నారాయణ గౌడ్ మరియు దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలతో కలిపి స్థల పరిశీలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి విజయలక్ష్మి మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాను పర్యాటక రంగంలో తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేయబోయే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ మరియు స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్రావు సూచన మేరకు మంజీరా నది తీరంలో వెలిసి మారుమూల ప్రాంతమైన త్రిలింగ రామేశ్వర దేవాలయం వద్ద ఏర్పాటు చేయుటకు స్థల పరిశీలన చేసినట్లు ఆమె తెలిపారు. దీని ద్వారా జిల్లాలోని పర్యాటక ప్రాంతాలు వాటి విశిష్టత,భవిష్యత్తులో కామారెడ్డి జిల్లా ఖ్యాతితో పాటు జిల్లాలోని అలనాటి ప్రాచీన వైభవాన్ని రాష్ట్రస్థాయిలో చాటి చెప్పే విధంగా కృషి జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి ఏపిఎం రామ్ నారాయణ గౌడ్,సీసీ దత్తు తదితరులు ఉన్నారు.

# స్వస్థ్ నారి, సాశక్త్ పరివార్ అభియాన్. కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరం



**గంభీరావుపేట సెప్టెంబరు 23 (జనం సాక్షి )**బీగంభీరావుపేట మండల కేంద్రంలోని గంభీరా వుపేట ఉప ఆరోగ్య కేంద్రం 1లో స్వస్థ్ నారి, సాశక్త్ పరి వార్ అభియాన్.. లో భాగంగా ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ సోనీ ఆధ్వర్య ంలో మహిళలకు సంబంధించిన వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్యంగా మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించరూ . గర్భిణీ స్త్రీలకు రక్త పరీక్షలు, రక్తహీనత గురించి, మాతా శిశు సంరక్షణ, బిపి, షుగర్ థైరాయిడ్ మరియు క్యాన్సర్ సంబంధించిన వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ సోనీ మరియు డాక్టర్ నవీన్, దేవయ్య మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఇద్దరిపై కేసు నమోదు

**ముస్తాబాద్ సెప్టెంబర్ 23( జనం సాక్షి):** ఉదయం 6 గంటల సమయంలో ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా నక్క వాగు నుండి దొంగతనంగా ఇసుక నింపుకొని రమావత్ నాయక్ వయస్సు 20 సంవత్స రాలు, రమావత్ ప్రవీణ్ వీరి ఇద్దరి గ్రామం నరసింహులు తండా, హెచ్ ఓ పోతుగల్ అను వారిని పట్టుకుని వారి యొక్క రెండు ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసి కేసు నమోదు చేసి వారిద్దరిని రి మాండ్ కు తరలిం చామని. ముస్తాబాద్ ఎస్ ఐ.సిహెచ్ గణేష్ తెలిపారు. ఇసుక అక్రమంగా తర లిస్తే కఠినచర్యలు తీసుకుంటామని అన్నారు

# హస్తకళ నైపుణ్యం వంతుడు మాజీ సర్పంచ్

**సదాశివ నగర్ సెప్టెంబర్ 23(జనం సాక్షి)** సదాశివ నగర్ మండలం తిమ్మాజివాడి గ్రామం హస్తకళ నైపుణ్యుడు గంగాధర్ (మాజీ సర్పంచ్) తన చేతితో హస్త కళలను తయారు చేస్తున్నాడు. రైతులకు ఉపయోగపడే ఒడిసెల ఇది కోతులను పక్షులను ఉపయోగప~డుతుంది. అదేవిధంగా మంచాలు చేస్తూ, చిన్నచిన్న చేర్స్ డబ్బాలతో తయారు చేస్తూ, చిన్నచిన్న డిజైనింగ్ తయారు కుంటున్నాడు .ఇతను గత దుబాయిలో కాళీ సమయంలో వివిధ అలంకారాలు తయారు చేసే బొమ్మలను అమ్మాయి వాడు. ఆ విధంగా తనకు వచ్చినట ంవంటి విద్యతో ఇక్కడ ఎంతో మందికి డిజైనింగ్స్, తయారు చేస్తున్నాడు. తొక్క జోడి, తిమ్మ జ వా డి ఉ తునూర్తు, ప్రజలు ఇతను తయారుచేసిన మంచాలను తీసుకెళుతున్నారు. ఏది ఏమైనాప్పటికీ కళాకారుడుగా ప్రశంసలు అందుకుంటున్నాడు.



# తెలంగాణ ఔన్నత్యానికి ప్రతీక బతుకమ్మ

## సరస్వతి హైస్కూల్ హెచ్ఎం ఉప్పుల శ్రీనివాస్

**రామడుగు(జనంసాక్షి):**తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఔన్నత్యానికి బతుకమ్మ పండగ ప్రతీక అని సరస్వతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ హెచ్ఎం ఉప్పుల శ్రీనివాస్ అన్నారు. రామడుగు మండలం వెలిచాల సరస్వతి హైస్కూల్లో మంగళవారం బతు కమ్మ వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ బతుకమ్మ ప్రకృతితో ముడిపడి ఉన్న ప్రత్యేకమైన పండగ అని, ఇది తెలంగాణ మహిళల జీవిత వేడుక అని కొనియాడారు. గౌరీదేవి ఆశీస్సులతో అందరికీ మంచి ఆరోగ్యం సమకూరాలని ఆకాంక్షించారు. పేరెంట్స్ కోరిక మేరకు తమ స్కూల్లో ఏటా బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రముఖ ఫోక్ సింగర్ వొల్లాల వాణి, మాజీ ఎంపీపీ వీర్ల నర్సింగరావు, మాజీ సర్పంచులుకొండగట్టు ఆలయ మాజీ డైరెక్టర్ బండపెల్లి యాదగిరి, శ్రీ ప్రగతి హైస్కూల్ చైర్మన్ అన్న దానం రాధాకృష్ణ, జడ్పీ కో ఆప్షన్ మాజీ మెంబర్ శుక్రొద్దీన్, ఎల్ఐసీ డీవో వీర్ల హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.



# ఉషుఎస్‌జిఎఫ్ పోటీలలో గంభీరావుపేట క్రీడాకారుల ప్రతిభ



**గంభీరావుపేట సెప్టెంబర్ 23 (జనం సాక్షి ):**ఉమ్మడి కరీంనగర్ జిల్లా క్రీడా సమైక్య అద్వర్యంలో గురువారం జరిగిన ఉషు అండర్ 19 బాలబాలికల ఎంపిక పోటీలలో రాజన్న సిరిసిల్ల జిల్లా కి చెందిన క్రీడాకారులు ఉషు లో సన్ ద బాలికల విభాగంలో -40 అశ్విని, -48 కనక లక్ష్మి -60 శ్రీవాణి మరియు బాలుర విభాగం లో -80 శశిధర్ లు పాల్గొని 4 బంగారు, పథకాలు సాధించారు అని రాజన్న సిరిసిల్ల జిల్లా ఉషు కార్యదర్శి విక్రం తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను మరియు కోచ్ విక్రం ని డి వై ఎస్ ఓ అజ్మీరా రాం దాస్, గంభీరావుపేట ఎం ఈ ఓ గంగారాం, దమ్మన్నపేట మోడల్ కళాశాల ప్రిన్సిపాల్ , ఉపాధ్యాయ బృందం మరియు పాఠశాల పి ఈ టి మంజుల, యోగా కోచ్ దేవయ్య, అథ్లెటిక్ కోచ్ జంపన్న, గంభీరావుపేట వాకర్స్ అసోసియేషన్ మెంబెర్స్ అభినందించారు.

# ఆయా గ్రామాల్లో పెద్ద ఎత్తున శ్రీనిధి రికవరీ



**నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్ 23 జనం సాక్షి**...మహిళా సంఘంలో శ్రీనిధి ద్వారా తీసుకున్నటువంటి శ్రీనిధి రుణాలను రికవరీ టీం ఆయా గ్రామాల్లో వసులు చేస్తుండగా జిల్లా అదనపు పతక సంచాలకులు విజయలక్ష్మి,డిపిఎం సాయిలు,రాజయ్యలు కలిసి మంగళవారం పరిశీలించారు. మండలంలోని జప్తి జాన్కంపల్లి గ్రామంలో 6000,మాటూర్లో 21000, ఆత్మకూరులో 16,000, మాల్తుమ్మెద 20000, తాండూర్లో పదిహేను వేలు,, రికవరీ చేసినట్లు మండల ఇన్చార్జి ఏపిఎం రామ్ నారాయణ గౌడ్ తెలిపారు. మొత్తం మంగళవారం 78,000 శ్రీనిధి ద్వారా తీసుకున్నటువంటి డబ్బులు వసూలు చేసినట్లు మండల ఇన్చార్జి ఎపిఎం రామ్ నారాయణ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీలు,వివోఏలు పాల్గొన్నారు.

# హత్యకేసులో ఇద్దరు అరెస్ట్..

## ○ పరారీలో ఒకరు ○ చాకచక్యంగా చేధించిన పోలీసులు

**వేములవాడ (జనంసాక్షి):**
ఈనెల 19న వేములవాడలోనీ నంది కామన్ వద్ద చోటుచేసుకున్న దారుణ హత్యకేసును పోలీసులు చేదించారు. భూమి వివాదం నేపథ్యంగా సిరిగిరి రమేష్‌ను పథకం ప్రకారం హత్య చేసినట్లు దర్యాప్తులో బయటపడింది. పోలీసుల వివరాల ప్రకారం..చందుర్తిలో గల భూమిని ఎస్సీ కార్పొరేషన్ లోన్ పై పెట్రోల్ బంక్ కోసం సిరిగిరి రమేష్ పేరుతో భూమి రిజిస్ట్రేషన్ చేసిన చిర్రం రవి, తరువాత భూమి తిరిగి ఇవ్వకపోవడంతో వివాదం తలెత్తింది. ఈ నేపథ్యంలో భూమి తనకు దక్కాలనే ఉద్దేశంతో చిర్రం రవి, ఎద్దండి వెంకటేష్ , అలా వంశీలకు సూపరి ఇచ్చి రమేష్‌ను హత్య చేయాలని పథకం వేశారు. సెప్టెంబర్ 19న రాత్రి 8 గంటల సమయంలో పెద్దూరు సబ్‌స్టేషన్ సమీపంలో కారు ఆపి, అందులో నిద్రిస్తున్న రమేష్‌ను అలా వంశీ కాళ్లు పట్టుకోగా, చిర్రం రవి వెనుక సీట్లో కూర్చొని గట్టిగా పట్టుకున్నాడు. డ్రైవర్ సీటులో కూర్చున్న ఎద్దండి వెంకటేష్ కత్తితో రమేష్ గొంతు, ఛాతిపై పలు సార్లు పొడిచి అక్కడికక్కడే హత్య చేశాడు. అనంతరం శవాన్ని వేములవాడ నంది కమాన్ సమీపంలోని నందీశ్వర టౌన్‌షిప్ వెంచర్‌లో వదిలిపెట్టారు. పోలీసులు వెంటాడుతారనే భయంతో పారిపోతుండగా పట్టణంలోని సాయిరక్ష దాబా సమీపంలో ఎద్దండి వెంకటేష్, అలా వంశీలను పోలీసులు పట్టుకొని, వారి వద్ద నుండి ఇన్నోవా కారు, ఒక మొబైల్ ఫోన్, హత్యకు ఉపయోగించిన కత్తిని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను రిమాండ్‌కు తరలించారు. కీలక సూత్రధారి రవి పరారీలో ఉండగా, ఆయన కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారని అదనపు పోలీస్ సూపరింటెండెంట్ శేషాద్రిని రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.





# జనంసాక్షి కథనానికి స్పందన.. మరమ్మత్తులు చేసిన సిబ్బంది

**పెద్ద కొడప్గల్ సెప్టెంబర్ 23 (జనంసాక్షి):**
పెద్ద కొడప్గల్ మండలంలోని కాటేపల్లి గ్రామ కుమ్మరి కుంట తూము వద్ద బుంగ పడి నిరంతరం నీరు వృధాగా పోవడంతో జనంసాక్షి పత్రికలో " కుమ్మరి కుంటకు బుంగ.. వృధాగా పోతున్న నీరు" అనే శీర్షికతో కథనం ప్రచురితమైంది. స్పందించిన ఏఈ సుకుమార్ రెడ్డి మంగళవారం ఉదయం సిబ్బందిని పంపించి మరమ్మత్తులు చేయించారు. దీంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు.

## సిరిసిల్లలో సుపారీ హత్య.

సిరిగిరి రమేష్ గొంతులో, చాతిపై పలు మార్లు పొడిచి హత్య చేసినారు. సిరిగిరి రమేష్ చనిపోయడని నిర్ధారించుకొని ఎద్దండి వెంకటేష్ శవాన్ని కారులో తీసుకువచ్చి వేములవాడ లోని నంది కమాన్ సమీపంలో గల రమేష్ నిర్వహిస్తున్న నందీశ్వర టౌన్ షిప్ వెంచర్ లో కారు వదిలిపెట్టి పారిపోయారు. నిదితులు పారిపోతుండగా వేములవాడ లోని సాయి రక్షా దాబా సమీపంలో ఏద్దండి వెంకటేష్, అలా వంశీలను కారుతో యుక్తంగా పట్టుకొని వారి వద్ద నుండి ఒక ఇన్నోవా కారు ను , ఒక మొబైల్ ఫోన్,చంపడానికి ఉపయోగించిన కత్తిని సీజ్ చేసి రిమాండ్ కు తరలించారు.మరో నిందితుడు పరారీలో ఉన్నట్లు తెలిపారు.

## బతుకమ్మ ఆడుతున్న మహిళలపై దాడి

ఈ విషయాన్ని ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బిల్లా కోటేశ్వర్ తెలిపారు. 2025 సెప్టెంబర్ 21న రాత్రి 9 గంటల సమయంలో శాంతినగర్‌లోని ప్రైమరీ స్కూల్ గ్రౌండ్‌లో కాలనీకి చెందిన మహిళలు బతుకమ్మ పండుగ జరుపుకుంటుండగా, అదే ప్రాంతానికి చెందిన షేక్ సజ్జు అనే వ్యక్తి వారిపై బండరాళ్లతో దాడి చేశాడు. ఈ దాడిలో కాసారపు లక్ష్మి, మధు రెడ్డి, ఎల్లమ్మ , మొగిలి అకిరానందులకు గాయాలయ్యాయని, బాధితురాలు కాసారపు లక్ష్మి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మంగళవారం రోజు నిందితుడు షేక్ సజ్జును అరెస్ట్ చేసి కోర్టుకు తరలించారు. భవిష్యత్తులో ఎవరైనా చట్టవిరుద్ధంగా ప్రవర్తిస్తే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కొత్తపల్లి సీఐ బిల్లా కోటేశ్వర్ హెచ్చరించారు.

# ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలు పాటించకుంటే ఆందోళనలు తప్పవు

## బిజెపి నాయకులు మంద రాజేందర్



**వేములవాడ(జనంసాక్షి):**
వేములవాడ పట్టణంలోని కొన్ని ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సెలవు రోజులలో తరగతి గదులను నిర్వహిస్తూ విద్యార్థులను మానసికంగా ఇబ్బంది పెడుతున్నరని బిజెపి నాయకులు మంద రాజేందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు, ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ కొన్ని ప్రైవేట్ పాఠశాలలు హిందు పండగలకు సెలవులు ఇవ్వకుండా ప్రభుత్వ నిబంధనలను బేకతరు చేస్తూ, సెలవు రోజుల్లో ఇష్ట రాజ్యాంగా వ్యవహరిస్తూ తరగతులు నిర్వహిస్తున్నప్పటికీ జిల్లా, మండల విద్యాధికారులు నిమ్మకు నిరెత్తినట్టుగా చూస్తూ వారికి సహకరిస్తున్నరని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలు ర్యాంకుల కోసం సెలవు రోజుల్లో తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులను మానసిక వేదనకు గురిచేస్తున్నారని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా నిర్వహిస్తున్న పాఠశాలలను తక్షణమే మూసివేయాలని అన్నారు, ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు ప్రైవేట్ పాఠశాలలు, యాజమాన్య వైఖరిలో మార్పు రాకపోతే, తీవ్ర ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వాటికి జరిగే పరిణామాలు అన్నింటికి జిల్లా ప్రభుత్వ విద్యాశాఖ అధికారులు, ప్రైవేట్ పాఠశాలలు యాజమాన్యాలే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు,

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన కేకే మహేందర్ రెడ్డి

**ముస్తాబాద్ సెప్టెంబరు 23 (జనంసాక్షి):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన సిరిసిల్ల నియోజకవర్గం ఇన్చార్జి కేకే మహేందర్రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రితో కలిసి మాట్లాడుతూ సిరిసిల్ల నియోజక వర్గాన్నిలో అభివృద్ధి చెయ్యడానికి మండలాల వివరాలను వివరించినట్లు కేకే మహేందర్ రెడ్డి తెలిపారు.



# కరాటే ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులు

## ○ ఘనంగా సన్మానించిన బీసీ సాధికారిత సంఘం



**వేములవాడ (జనంసాక్షి):**
కరాటే విద్య విద్యార్థులకు,పై చదువులకు,ఉద్యోగాలకు ఆత్మరక్షణకై ఎంతగానో ఉపయోగపడుతుందనీ బీసీ సాధికారిత సంఘం తెలంగాణ రాష్ట్రం అధ్యక్షులు కొండ దేవయ్య అన్నారు.ఇటీవల కరీంనగర్ జిల్లా కేంద్రంలో సౌత్ ఇండియా చాంపియన్ షిప్ కరాటే టౌరమెంట్లో పాల్గొని గెలుపొంది మెడల్స్ సాధించిన సుమారు 30 మంది ఒ కినావ స్పోర్ట్స్ కరాటే అకాడమీ విద్యార్థులకు బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో కొండ దేవయ్య రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ లు మంగళవారం మున్నూరు కాపు సత్రంలో కండువాలతో సన్మానించి విద్యార్థులను అభినందించారు. కొండ దేవయ్య రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులు ఉద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, విద్యార్థుల బంగారు భవిష్యత్ కు విద్య ఎంత అవసరమో, విధ్యార్థులు ధృడంగా, ఆరోగ్యంగా, ఆత్మరక్షణ కోసం కరాటే నేర్చుకోవడం అంత అవసరమని, భవిష్యత్లో, నిత్యజీవితంలో కరాటే నేర్చుకున్న వారికి ఎంతో ఉపయోగపడుతుందని,పై చదువుల్లో, ఉద్యోగాల్లో కూడ కరాటే నేర్చుకొని, సర్టిఫికెట్స్, మెడల్స్ సాధించిన వారికి సరియైన గుర్తింపు,ప్రాతినిత్యం ఉంటుందని అన్నారు. కరాటే అసోసియేషన్ రాష్ట్ర కరాటే ఒకినా వ మార్షల్ ఆర్ట్స్ మాస్టర్, అబ్దుల్ మన్నాన్ మాట్లాడుతూ,తన ఆధ్వర్యంలో ఎంతో మంది విద్యార్థులు జిల్లా, రాష్ట్ర,అంతర్ రాష్ట్ర, అంతర్ జాతీయ స్థాయిలో కరాటే టోర్నమెంట్లో పాల్గొని ఎన్నో బంగారు పథకాలను ఇతర మెడల్స్ సాధించారని, అంతే కాకుండా తన శిక్షణలో సుమారు 60 మందికి పైగా బ్లాక్ బెల్ట్స్ సాధించారని మన్నాన్ అన్నారు.కరాటే పలు కార్యక్రమాలకు గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులు సంపూర్ణ సహాయ సహకారాలను అందిస్తున్నందుకు కొండ దేవయ్యకి మన్నాన్ ధన్యవాదాలు తెలిపారు.పొలాస నరేందర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న క్రీడా ప్రతిభను తల్లి తండ్రులు గుర్తించి ప్రోచ్చహించాలని, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కూడా కరాటే విద్యను, ఇతర క్రీడలను మరింత ముందుకు తీసుకెళ్లాలని,పై చదువుల్లో, ఉద్యోగాల్లో,ఉపాధిలో కరాటే ప్రతిభావంతులను ,వారు కష్టపడి సాధించిన మెడల్స్ ను గుర్తించి తగిన ప్రాతినిథ్యం కల్పించాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను నరేందర్ కోరారు. మారం కుమార్ బీసీ జిల్లా అధికార ప్రతినిధి మాట్లాడుతూ,కరాటే విద్య చాలవిలువైనదని,కష్టమైందని ,కరాటే నేర్చుకున్న విధ్యార్థులు వారి ఆత్మ రక్షణ కొరకు మాత్రమే వినియోగించుకోవాలని,కరాటే నేర్పిన గురువులు,తల్లి తండ్రులు గర్వించదగ్గ మెడల్స్ ను సాధించాలని, రాష్ట్రానికి పేరు ప్రతిష్ఠలు సాధించే విధంగా కృషి చేయాలని విద్యార్థులను కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ నేతలు కూరగాయల కొమురయ్య, తుపుకారి సత్యయ్య, తోట రాజు, కుంభం రవి, ఇల్లందుల వెంకటేష్, ఇప్పాపూల అజయ్, సీహెచ్ రామస్వామి గౌడ్, ఎట్టెం సాయికృష్ణ, చిలుక దేవయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఉనికి కోసమే అసత్యపు ఆరోపణలు

**అధికారంలో ఉండి మండలంలో ఒక డబుల్ బెడ్ రూమ్ కట్టినార**

**ఏ గ్రామం అయిన డబుల్ బెడ్ కట్టినట్లు నిరూపిస్తే ముక్కుడిగా రాజకీయ సన్యాసం తీసుకుంటాం..**

**ముత్తారం సెప్టెంబర్ 23(జనంసాక్షి)**
బిఆర్ఎస్ ప్రభుత్వం గత 10 సంవత్సరాలు అధికారంలో ఉండి రాష్ట్ర ప్రజానీకానికి ఎలాంటి అభివృద్ధి చేయకపోవడంతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వస్తే మేలు జరుగుతుందనే ఉద్దేశంతో కాంగ్రెస్ అధికారంలోకి తీసుకువచ్చారని బిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయిన తర్వాత పార్టీ ఉనికిని అనేక అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నర్ర మల్లయ్య అన్నారు. మంగళవారం రోజున ముత్తారం మండలం పోతారం గ్రామంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో అయన మాట్లాడుతూ నిర్వహించడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లో రెండు కోట్ల రూపాయలతో మచ్చుపేట గ్రామ శివారులోని పుణ్యక్షేత్రానికి సిసి రోడ్డు నిర్మాణం చేసింది వాస్తవం కదా అని అన్నారు.అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాలలో సుమారు 8 కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు నిర్మించింది కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలిపారు.బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో రైతులను మోసం చేసి ఒక్కో క్వింటాలకు ఐదు నుంచి పది కిలోల ధాన్యాన్ని కోత పెట్టిన ఘనత గత ప్రభుత్వం కాదా అని అట్టి సొమ్ములు ఎక్కడికిపోయినవి ఆనాటి ఎమ్మెల్యే,జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ తోపాటు బిఆర్ఎస్ నాయకుల ఇండ్లకు చేరిన విషయం అవస్తవం కథ అని అన్నారు.అధికారం కోల్పోయిన తరువాత ఇప్పుడు ఇందిరా ఇందిరమ్మ ఇండ్ల గురించి మాట్లాడే అర్హత మీకు లేదని అన్నారు.. గత పది సంవత్సరాలలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతమంది నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చారో అవి ఎక్కడ కట్టారో చూపించాలని అన్నారు.గత ప్రభుత్వంలో ఇసుక మాఫియా ధన దాహానికి చింద్రవందరం అయిన గంగపురి–ఓడేడ్ రోడ్డు ఏనాడైనా పట్టించుకున్నారని అన్నారు.కాంగ్రేస్ అధికారం రాగానే మంథని ముత్తారం పడుతున్న దృష్టిలో పెట్టుకున్న రాష్ట్ర ఐటి మంత్రి శ్రీధర్ బాబు 60 కోట్లతో దాన్ని పునర్ నిర్మిస్తున్నది వాస్తవం కాద అని అన్నారు.గత వేసవి పంట కాలంలో ఎండిపోతున్న పంటలను చూడలేక 42 రోజులపాటు నిరవధికంగా రైతుల పంటలకు నిరంధించి శ్రీధర్ బాబు కాంగ్రెస్ ప్రభుత్వం కాద ప్రభుత్వం ఏర్పాడి ఇంకా రెండు సంవత్సరాలు పూర్తికాకుండానే మేనిఫెస్టో లో పొందుపరిచిన ఆరు గ్యారంటీలలో గృహ జ్యోతి కింద 500 కు వంటగ్యాస్, ప్రతి ఇంటికి విద్యుత్ బిల్లులు 200 యూనిట్లవరకు ఉచితం,మహిళలకు ఉచిత ఆర్టిసి బస్సు ప్రయాణం,రైతులకు రెండు లక్షల రుణమాఫి చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం దే అని అన్నారు.కాంగ్రేస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన ఓడేడ్ బ్రిడ్జిని 10 సం.రాలు బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కనీసం పట్టించికున్నారా.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నే పట్టించుకోవడం జరిగిందని మరో నెల రోజుల్లో పూర్తిస్థాయిలో పనులు ప్రారంభించిపనులు పూర్తి చేస్తాం అని తెలిపారు.ఇందిరమ్మ ఇల్లా విషయానికి వస్తే మండలంలో ఒక్క ఇల్లు నిర్మించాకున్న మేము రాజకీయ సన్యాసానికి సిద్ధం మీరు సిద్ధమా హెచ్చరించారు. ప్రభుత్వం ఏర్పాటు 22 నెలలే అయినప్పటికీ మూడు ఇండ్లైన ఇచ్చాము..ఇంకను మూడు మూడేళ్లు సమయం ఉంది సంవత్సరానికి 40 చొప్పున మూడు సంవత్సరాల్లో శ్రీధర్ బాబు అండతో 100 కు పైగా ఇండ్లు నిర్మిస్తామని హామీ ఇస్తున్నాము అని తెలిపారు. యూరియా విషయానికి వస్తే అది రాష్ట్ర ఆధీనంలో లేని విషయం కావాలని కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి యూరియా ఉత్పత్తి తగ్గిందన్న విషయం మీకు తెలియదా అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసి లు బండ సమ్మయ్య, కాంగ్రేస్ యూత్ నాయకుడు చెల్కల జితేందర్,నెత్తెట్ల భారత లక్ష్మి కొమురయ్య,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆయుర్వేదం ఆరోగ్యానికి మేలు చేస్తుంది

❑ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ



**పెద్దపల్లి,సెప్టెంబర్ 23 (జనంసాక్షి) :**
ఆయుర్వేదం ఆరోగ్యానికి మేలు చేస్తుందని లిజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ అన్నారు. మంగళవారం ఆయుర్వేద దినోత్సవం అని పురస్కరించు కొని ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎం.బి గార్డెన్, లో ఏర్పాటుచేసిన ఉచిత మెగా ఆయుర్వేద వైద్య శిబిరంలో లిజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ, ఆయుష్ జిల్లా ఇంచార్జి డాక్టర్ జి.ఎన్. అరుణ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ మాట్లాడుతూ,లి ఆయుర్వేద మెగా వైద్య శిబిరం ద్వారా దాదాపు 470 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా ఆయుర్వేద మందులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. వైద్య శిబిరం నందు కీళ్ల నొప్పులు దగ్గు జలుబు మలబద్దకం ఆసిడిటీ, బిపి కిడ్నీ లో రాళ్లు వాత రోగులు జ్వరాలు ఆస్తమా దీర్ఘకాలిక వ్యాధులను చూడడం జరిగిందని అన్నారు.

ఆయుర్వేద ప్రాముఖ్యత ,వివిధ రకాల మొక్కలు మూలికల గురించి వివరిస్తూ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని, శరీరం పైన ఎలాంటి దుష్ప్ర భావం చూపదని, ఆయుర్వేదం వైద్యాన్ని వినియోగించు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆయుష్ ప్రోగ్రాం మేనేజర్ ఎస్ విద్యాసాగర్, వైద్యులు మహేష్, అమర్నాథ్, ప్రభాకర్,దివ్య, నిహారిక, మారుతి , శిరీష ఫార్మాసిస్టు లు ఇతర సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మచారిని అలంకరణలో భక్తులకు దర్శనం

**వేములవాడ (జనంసాక్షి):**



వేములవాడ రాజన్న ఆలయంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండో రోజువేములవాడ శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో నవరాత్రి ఉత్స వాల విశిష్ట పూజలు ఘనంగా నిర్వహిం చారు. అమ్మవారు రాజేశ్వరి దేవి, బ్రహ్మచారిణి దేవి అలంకారాలలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాల్లో లక్ష్మీ గణపతి స్వామికి అధర్వశీర్ష పఠనంతో అభిషేకం, రాజరాజేశ్వర స్వామికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, రాజరాజేశ్వరి అమ్మవారికి మహా భిషేకం, షష్టి ఉపచార పూజలు నిర్వహించారు. అలాగే, గాయత్రీ హోమం, పరివార దేవతల ఆరాధన, పారాయణాలు, దేవీ భాగవత పురాణ ప్రవచనాలు నిర్వహించారు. సాయంత్రం వాహనసేవతో ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో పట్టణ పురవీధుల గుండా.

## రాజన్న ఆలయంలో ఈవో కార్యాలయం భీమేశ్వర సదన్‌కు తాత్కాలిక మార్పు..

**వేములవాడ (జనంసాక్షి):**



వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ప్రధాన ఆలయ విస్తరణ పనుల్లో భాగంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్న నేపథ్యంలో, ఆలయంలోని కార్యాలయాలను తాత్కాలికంగా భీమేశ్వర సదన్‌కు మార్చారు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (ఈవో) కార్యాలయం కూడా భీమేశ్వర సదన్‌కు మార్చబడింది.ఈవో కార్యాలయంతో సహా ఇంజనీరింగ్, గణాంక, పరిపాలన, లీజుల విభాగాలు, ఇతర విభాగాలు భీమేశ్వర సదన్‌కు తాత్కాలికంగా మార్చబడ్డాయి. నూతనంగా ఏర్పాటు చేసిన ఈవో కార్యాలయంలో అర్చకులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ మార్పు ఆలయ విస్తరణ పనులు పూర్తయ్యే వరకు కొనసాగనుంది అని, తద్వారా ఆలయ పరిపాలన సజావుగా కొనసాగుతుందని అధికారులు తెలిపారు.

# ధాన్యం కొనుగోలు సజావుగా సాగేందుకు పటిష్ఠ కార్యాచరణ

○ అదనపు కలెక్టర్ డి.వేణు ○ దశల వారీగా వరి కోతలు జరిగేలా చర్యలు

○ ధాన్యం కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ విస్తరణ అధికారులకు ట్యాగ్ చేయాలి

○ ధాన్యం కొనుగోలు అంశంలో వ్యవసాయ శాఖ పోషించాల్సిన పాత్ర పై సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్

**పెద్దపల్లి,సెప్టెంబర్ 23 (జనంసాక్షి) :**
వానాకాలం 2025 సీజన్ ధాన్యం కొనుగోలు సజావుగా సాగేందుకు వ్యవసాయ శాఖ పటిష్ఠ కార్యాచరణ అమలు చేయాలని లిఅదనపు కలెక్టర్ డి.వేణులి సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం లిఅదనపు కలెక్టర్ డి.వేణులి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోలు అంశంలో వ్యవసాయ శాఖ పోషించాల్సిన పాత్ర పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ మాట్లాడుతూ,లి వానాకాలం 2025 సీజన్ పంట కొనుగోలు సమయంలో సన్న రకం ధాన్యానికి కనీసం మద్దతు ధరకు అదనంగా 500 రూపాయల బోనస్ ప్రభుత్వం ప్రకటించిందని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యతకు సంబంధించి ఏమైనా వివాదాలు తలెత్తితే వ్యవసాయ విస్తరణ అధికారులు పరిష్కరించాలని,అదే సమయంలో సన్న రకం ధాన్యం నాణ్యత ను మండల వ్యవసాయ అధికారులు పరిష్కరించాల్సి ఉంటుందని అదనప కలెక్టర్ తెలిపారు.కొనుగోలు కేంద్రాల వద్ద రద్దీని తగ్గించుటకు గాని వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు సూచనలు ఇస్తూ



ఒకే సమయంలో కాకుండా దశలవారీగా వరి కోతలు చేపట్టే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ వరి కోతలు క్రమ పద్ధతిన జరిగేలా చూడాలని, కోతల సమయంలో హార్వెస్టర్లు 18 కంటే ఎక్కువ ఆర్.పి.ఎం నడిచేలా చూడాలని తద్వారా కోతల సమయంలోనే తాలూ చేత వంటి పదార్థాలు ధాన్యం నుండి వేరే చేయవచ్చని అన్నారు.ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ విస్తరణ అధికారికి ట్యాగ్ చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రద్దీ తగ్గించేందుకు రైతుకు టోకెన్లు ఇచ్చి క్రమ పద్ధతిలో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చేలా చూడాలని, రైతులు పండించిన ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఎండబెట్టి టోకెన్ల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని అన్నారు.కౌలు రైతులు పేద రైతులు చిన్నచిన్న కమతాలను సాగు చేస్తున్న రైతులు, ప్రభుత్వ భూములలో అటవీ భూములలో పంటలు పండించే చిన్న కారు రైతులు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వ లేరని, వ్యవసాయ విస్తరణ అధికారులు ఈ అంశాన్ని పరిశీలించి తగు ధ్రువీకరణ పత్రంతో 50 క్వింటాళ్ల వరకు ధాన్యం కొనుగోలు చేపట్టవచ్చని,50 క్వింటాళ్ళకు మించి నట్లయితే సంబంధిత మండల వ్యవసాయ అధికారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, మండల వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## ధాబాల్లో మద్యం అమ్మితే కఠిన చర్యలు

# విచ్చలవిడిగా బెల్ట్ షాపులు

### ఎస్సై మోహన్ రెడ్డి

**బిచ్కుంద సెప్టెంబర్ (జనంసాక్షి)**

జుక్కల్ నియోజకవర్గంలోని బిచ్కుంద మండలంలోని దాబా ఓనర్స్ అందరిని మంగళవారం నాడు స్థానిక పోలీస్ ఠాణాలో సమావేశపరిచి మద్యము అమ్మరాదని ఎస్సై మోహన్ రెడ్డి హెచ్చరించారు. దాబాలలో ఎలాంటి మద్యం అమ్మకాలు గానీ కూర్చోబెట్టి తాగిపీయడం ఇలాంటి వాటికి ఎలాంటి అనుమతి లేదని, ఎవరైనా తాగిపియడం గాని అమ్మడం గాని చేస్తే వారి దాబా పైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాగా మండల కేంద్రంలో అనేక బెల్ట్ షాపులు కొనసాగుతున్నట్లు అంతేగాకుండా మండలంలోని దాదాపు అన్ని గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు కొనసాగుతున్నట్లు జనం ఆరోపిస్తున్నారు. వాటిపైన కూడా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



# చెత్తను రోడ్లపై వేసినచో జరిమానా విధిస్తాం..

### మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్..




**జమ్మికుంట, సెప్టెంబర్ 23 (జనం సాక్షి) :**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఎఫ్.సి.ఐ ప్రాంతంలో చెత్తను వేస్తున్నారని అటువంటి వారికి భారీ జరిమానా విధిస్తామని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ ప్రతి నిత్యం ప్రతి వార్డుకు నిత్యం సూపర్ క్యారీ వ్యాన్లు, ట్రాక్టర్లు, ప్రతి రోజు వార్డులకు వస్తాయని కానీ ప్రజలు గమనించక రోడ్లపై ఎక్కడపడితే అక్కడ చెత్త వేస్తూ దోమలు ప్రబలడానికి కారకులు అవుతున్నారని పర్యావరణాన్ని పాడుచేస్తున్న వారిపై మున్సిపల్ సిబ్బంది కఠినంగా వ్యవహరిస్తుందని ఆయన హెచ్చరించారు. మున్సిపాలిటీలో ప్రజలు అందరూ చెత్తను ఆరుబయట పారవేయకుండా మున్సిపల్ వాహనానికి అందిస్తున్నారని కొంతమంది మాత్రమే ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. ఎఫ్.సి.ఐ. ప్రాంతంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులు చెత్త తొలగించి జరిమానా బోర్డు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రతి రోజు మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది సిపాయిలుగా పని చేస్తున్న చెత్తను రోడ్లపై వేయడం వల్ల పర్యావరణం కాలుష్యం అయి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ప్రజలు గమనించి చెత్తను మున్సిపల్ వాహనానికి అందించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్ పెక్టర్ మహేష్, ఈఈ శ్రీకాంత్, పారిశుద్య సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# సనాతన ధర్మ రక్షకుడు బండి సంజయ్ కుమార్

## ప్రముఖ ఆధ్యాత్మిక, అమ్మవారి ఉపాసకురాలు కొండూరి పద్మావతి..

**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 23 (జనంసాక్షి):**
సనాతన ధర్మాన్ని నిలబెట్టడానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఎంతో కృషి చేస్తున్నారని, సనాతన ధర్మ రక్షకులుగా బండి సంజయ్ చరిత్రలో నిలిచిపోతారని ప్రముఖ ఆధ్యాత్మిక, అమ్మవారి ఉపాసకురాలు కొండూరి పద్మావతి అన్నారు. శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ మహాశక్తి దేవాలయంలో మంగళవారం రోజున హైదరాబాద్ కు చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక, అమ్మవారి ఉపాసకురాలు కొండూరి పద్మావతి వేలాదిగా తరలివచ్చిన మహిళలకు సౌందర్య లహరి, కనకధారాస్తోత్రాలతో పాటు వివిధ దేవతా స్తోత్రాలు పారాయణం చేస్తూ సవివరంగా అర్థమయ్యే రీతిలో భక్తులకు వివరించారు. అలాగే ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... దేశాన్ని కాపాడడానికి సైనికులు, దేశభక్తులు ఎంత కష్టపడుతున్నారో అలాగే సనాతన ధర్మాన్ని రక్షించడానికి ప్రతి ఒక్కరు కష్టపడాలని తెలిపారు. రాజకీయాలే ముఖ్యమని భావించకుండా ధర్మాన్ని నిలబెట్టడానికి కార్పొరేటర్ నుంచి కేంద్ర మంత్రి స్థాయికి ఎదిగిన కూడా ధర్మాన్ని బండి సంజయ్ విడిచిపెట్టలేదని, ధర్మ పరిరక్షణ కోసం ఆయన చేస్తున్న కృషికి అమ్మవార్ల ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయని తెలిపారు. ఇక్కడ శ్రీ మహాశక్తి దేవాలయాన్ని నిర్మించి ధర్మ రక్షణ కోసం బండి సంజయ్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. నేడు ఈ దేవాలయాన్ని దర్శించడానికి ఎన్నో వేలమంది వస్తున్నారని, అమ్మవారి దీక్షను ఎంతో మంది చేపట్టడం, వివిధ



కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం సంతోషకరంగా ఉందన్నారు.

**పసుపు కొమ్ముల అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు**

శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం రోజున పసుపు కొమ్ముల అలంకరణలో, గాయత్రి దేవి రూపంలో దుర్గా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం లింగార్చన నిర్వహించారు.

**నేడు బుధవారం రోజు అమ్మవారికి శాకాంబరి అలంకరణ**

శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం రోజున శ్రీ మహాశక్తి దేవాలయ శ్రీ మహాదుర్గ అమ్మవారు శాకంబరీ అలంకరణలో, శ్రీ అన్నపూర్ణాదేవి అవతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.



**పోలీస్ హెచ్చరికలను పట్టించుకోని నలుగురిపై కేసు నమోదు**

**నాగిరెడ్డిపేట,సెప్టెంబర్ 23 జనంసాక్షి...**
అకాల వర్షంతో మండలంలోని పోచారం ప్రాజెక్టు భయంకరంగా పొంగిపొర్లడంతో పోచారం డ్యామ్ వైపు వెళ్లవద్దని హెచ్చరిక ఫ్లెక్సీ ఏర్పాటు చేసినప్పటికీ,కొందరు వ్యక్తులు దానిని తొలగించి వారి కారు క తీసుకొని ప్రాజెక్టు వద్దకు వెళ్లి అక్కడ విధుల్లో ఉన్న పోలీసు కానిస్టేబుల్ అన్వారీ,ఆ ప్రదేశం ప్రమాదకరమని,ఇక్కడి నుంచి వెళ్లిపోవాలని, ఇటీవల ఒకరు ప్రాణాలు కోల్పోయిన విషయం గుర్తుచేశారు. అయినప్పటికీహైదరాబాద్ టోలిచౌకి చెందిన ఎండి సైఫుల్ల ఖాన్,సవనుల్లా ఖాన్,అబ్దుల్ కురుషి, యూనికాన్లు పట్టించుకోకుండా ముందుకు వెళ్లి,కానిస్టేబుల్ అన్వారీని ఇతర పోలీసు సిబ్బంది వీడియోలు తీసి బెదిరించారు. అదేవిధంగా,తమ కారుతో ఢీకొట్టనున్నట్టు పోలీస్ సిబ్బంది భయభ్రాంతులకు గురిచేసారని స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు. ఈ సంఘటనలో కానిస్టేబుల్ అన్వారీని బెదిరించిన నలుగురి పై కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ.భార్గవ్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ భార్గవ్ గౌడ్ మాట్లాడుతూ ప్రజల ప్రాణ భద్రత కోసమే పోలీసువారు హెచ్చరికలు జారీ చేస్తున్నందున, వాటిని గౌరవించి పోలీసులకు సహకరించాలని తెలిపారు.

# సారధి పోర్టల్ సేవలను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- ○తిమ్మాపూర్ ఆర్టీఏ కార్యాలయంలో సారధి పోర్టల్ సేవలు ప్రారంభం
- ○సారధి పోర్టల్ ద్వారా పొందిన మొట్టమొదటి లర్నింగ్ లైసెన్స్ అందజేసిన ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్

**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 23 (జనంసాక్షి):**
ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన సారథి పోర్టల్ సేవలను కరీంనగర్ జిల్లా ప్రజలు వినియోగించుకోవాలని ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్ పేర్కొన్నారు. సారథి పోర్టల్ ద్వారా అత్యుత్తమైన సేవలు అందుతాయని, ప్రజలు వీటిని వినియోగించుకోవాలని సూచించారు. మంగళవారం తిమ్మాపూర్ లోని ఆర్టీఏ కార్యాలయంలో సారథి పోర్టల్ ద్వారా మొట్టమొదటిసారి పొందిన లర్నింగ్ లైసెన్స్ ను ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పడాల రాహుల్ మాట్లాడుతూ... ఇప్పటివరకు లర్నింగ్ లైసెన్సులు, పర్మినెంట్ లైసెన్సులు, ఇతర లైసెన్స్ లో స్లాట్ బుకింగ్ లు టీజీ ట్రాన్స్పోర్టు వెబ్సైట్ ద్వారా జరిగేవని పేర్కొన్నారు. ప్రస్తుతం సారథి పోర్టల్ ద్వారా లర్నింగ్ లైసెన్సులు, పర్మినెంట్ లైసెన్సులు, ఇతర లైసెన్సులకు సంబంధించి సారథి పోర్టల్ ద్వారా ఆన్లైన్లో స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు. http://sarathi.parivahan.gov.in/sarathiservices లో స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చని సూచించారు. లైసెన్సుదారుడు ఇతర రాష్ట్రాల్లో నివాసం ఉండి ఉద్యోగరీత్యా, ఇతర కారణాల దృష్ట్యా తెలంగాణ రాష్ట్రానికి వచ్చినప్పుడు ఆ వ్యక్తి డైరెక్ట్ గా సారథి పోర్టల్ ద్వారా చిరునామా మార్పు గురించి ఆన్లైన్లో స్లాట్ బుక్ చేసుకొని సేవలను పొందవచ్చని పడాల రాహుల్ పేర్కొన్నారు. గతంలో ఆ లైసెన్స్ దారుడు సంబంధిత ఆర్టీవో ఆఫీస్ నుంచి లైసెన్సులకు సంబంధించిన ఎన్వోసీ తీసుకురావాల్సిన అవసరం ఉండేదన్నారు. సారధి పోర్టల్ సేవల వల్ల ఎటువంటి ఎన్ఓసి తీసుకురావాల్సిన అవసరం లేకుండానే సేవలను వినియోగించుకోవచ్చని తెలిపారు. ఇందులో భాగంగా కొత్తగా లర్నింగ్ లైసెన్సు తీసుకునేవారు స్లాట్ బుక్ చేసుకునే సమయంలో సంబంధిత డాక్యుమెంట్స్ అప్లోడ్ చేసిన తర్వాత విధిగా ఐదు నిమిషాల నిడివిగల రోడ్డు భద్రతకు సంబంధించిన నియమ నిబంధనల వీడియోను చూడాలని, ట్రాఫిక్ నిబంధన పై అవగాహన పెంపొందించుకోవాలని రాహుల్ సూచించారు. లర్నింగ్ లైసెన్సులు తీసుకునే వారు తప్పకుండా రోడ్డు భద్రత



సంబంధించిన నిబంధనలపై కచ్చితంగా అవగాహన పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. తిమ్మాపూర్ ఆర్టీఏ కార్యాలయంలో మంగళవారం రోజు సారథి పోర్టల్ సేవలు ప్రారంభించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐ రవికుమార్, ఆర్టీఏ కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.